రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా

ఇద్దరు ఎంపిక

- షేక్ నాగూర్, కొరుపోలు గంగాధరరావుకు అవార్డు


షేక్ నాగూర్


కొరుపోలు గంగాధరరావు

పాయకరావుపేట/పరవాడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల్లో జిల్లా నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. పాయకరావుపేట మండలం గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ నాగూర్, పరవాడ మండలం భరణికం పంచాయతీ పరిధి బాపడుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కొరుపోలు గంగాధరరావులను ప్రభుత్వం ఎంపిక చేసింది. కొంతకాలం పాయకరావుపేట మండలంలో వివిధ పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసిన షేక్ నాగూర్ ప్రస్తుతం మండలంలోని గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మేథ్స్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికకావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులతో మమేకమై విద్యాబోధన చేయడం ద్వారా పడిన కష్టానికి ఫలితం దక్కిందని ఆయన తెలిపారు.

పరవాడ మండలం భరణికం పంచాయతీ పరిధి బాపడుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కొరుపోలు గంగాధరరావు సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. పేదవిద్యార్థులు పాఠశాలకు రావడానికి ఆయన ఆటో ఏర్పాటు చేశారు. పాఠశాలకు ఫ్యాన్లు, విద్యార్థులకు భోజనం కంచాలు అందజేశారు. ఆయన 2014లో జిల్లాస్థాయి ఉత్తమ అవార్డును అందుకున్నారు. పదేళ్ల తరువాత రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ నెల 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని లబ్బీపేటలో సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు.

నామినేటెడ్ సందడి

జిల్లాకు సముచిత స్థానం

- ముగ్గురికి పదవులు... ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో మొత్తం ఎనిమిది మందికి...
- అల్లూరి జిల్లాలో ఇద్దరు, విశాఖ జిల్లాలో ముగ్గురికి అవకాశం
- రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రగడ నాగేశ్వరరావు
- రాష్ట్ర కొప్పల వెలమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా పీవీజీ కుమార్
- ఏపీ గవర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా మళ్ల సురేంద్ర నియామకం

అనకాపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి):

కూటమి పార్టీలలో కీలక నేతలకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం నామినేటెడ్ పదవులు కట్టబెట్టింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎనిమిది మందిని పదవులు వరించాయి.

మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పీవీజీ కుమార్‌ను రాష్ట్ర కొప్పల వెలమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా, ఎలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావును రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా, అనకాపల్లికి చెందిన టీడీపీ బీసీ విభాగం నేత మళ్ల సురేంద్రను ఏపీ గవర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించింది. అలాగే అల్లూరి జిల్లాలో అరకులోయ పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్‌ను గిరిజన సహకార సంస్థ చైర్మన్‌గా, అరకులోయ అసెంబ్లీ టీడీపీ ఇన్‌చార్జి సియ్యారి దొన్నుదొరను ఆర్టీసీ ప్రాంతీయ చైర్మన్‌గా నియమించింది. విశాఖ జిల్లాలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్‌గోపాల్‌ను వీఎంఆర్డీఏ చైర్మన్‌గా, విశాఖ టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జీని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్‌గా, విశాఖ దక్షిణ టీడీపీ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్‌ను ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు చైర్మన్‌గా నియమించింది.

కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా పీవీజీ కుమార్



మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పీవీజీ కుమార్‌ను రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. చీడికాడకు చెందిన పీవీజీ కుమార్ మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. 1983లో టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో వివిధ హోదాల్లో పదవులను చేపట్టి పార్టీ బలోపేతానికి కృషి చేశారు.

అదృష్టంగా భావిస్తున్నా..

సీఎం చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేశ్‌లు నేను టీడీపీకి చేసిన సేవలను గుర్తించి ఈ పదవిని ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా కొప్పల వెలమ కుటుంబ సభ్యులకు సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. పదవి రావడానికి సహకరించిన జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు. వారి సహకారంతో వెలమ సంక్షేమానికి కృషి చేస్తాను. - పీవీజీ కుమార్

రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రగడ



ఎలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. 1988లో ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. అచ్యుతాపురం మండలం దుప్పితూరు సర్పంచ్‌గా రెండు పర్యాయాలు పనిచేశారు. కాంగ్రెస్ వాదిగా గుర్తింపు పొంది నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, విశాఖపట్నం డీసీసీబీ డైరెక్టర్‌గా చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం 2010లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యేగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాలో ఓడిపోయారు. 2019లో చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. అనంతరం సీనియర్ టీడీపీ నాయకుడు పప్పల చలపతిరావు ప్రోత్సాహంతో ఎలమంచిలి నియోజకవర్గం ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గెలుపునకు కృషి చేశారు.

పదవికి న్యాయం చేస్తా..

నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, యువనేత, మంత్రి నారా లోకేశ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. జిల్లా మంత్రులు, ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యేలు, నా గురువర్యులు పప్పల చలపతిరావు సహకారంతో నాకు అప్పగించిన ఈ పదవికి న్యాయం చేస్తా.

- ప్రగడ నాగేశ్వరరావు

గవర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా మళ్ల

అనకాపల్లికి చెందిన టీడీపీ బీసీ విభాగం నేత మళ్ల సురేంద్ర ఏపీ గవర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. 28 ఏళ్ల కిందట నుంచి అనకాపల్లి నియోజకవర్గంలో సాధారణ కార్యకర్త స్థాయి నుంచి టీడీపీ జిల్లా విభాగం యువ నాయకుడిగా ఎదిగారు. 2013లో టీడీపీ కోర్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. 2014లో అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్‌గా పనిచేశారు. 2021లో టీడీపీ గవర విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులై కొనసాగుతున్నారు.

టీడీపీలో ప్రతి కార్యకర్తకి గుర్తింపు

పార్టీ కోసం కష్టపడేవారిని చంద్రబాబు గుర్తిస్తారని మరోసారి రుజువైంది. పార్టీ



కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ఏదో ఒక రూపంలో న్యాయం జరుగుతుంది. దీనికి ఉదాహరణ నేనే. నాకు ఉన్నత పదవి ఇచ్చి గౌరవించారు. రాష్ట్ర వ్యాప్తంగా గవర సామాజిక వర్గ అభివృద్ధి కోసం స్థానిక నేతలు, ప్రజాప్రతినిధుల సహకారంతో కృషి చేస్తాను.

- మళ్ల సురేంద్ర

విశాఖ జిల్లా

రైతుల అభ్యున్నతికి కృషి చేస్తా..



రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో నూనెగింజలు పండించే రైతుల అభ్యున్నతికి కృషి చేసి వారికి మెరుగైన సేవలు అందిస్తా. వేరుశనగ, పామాయిల్, సన్‌ఫ్లవర్ పండించే రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు సంస్థ వ్యాపారం పెరిగేలా కార్యాచరణ రూపొందిస్తా. సంస్థ ద్వారా విజయబ్రాండ్ ఆయిల్ విక్రయాలు పెంచేలా చర్యలు తీసుకుంటా. నాకు ఈ పదవి అప్పగించిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, యువనేత, మంత్రి నారా లోకేశ్‌కు ధన్యవాదాలు.

- గండి బాబ్జీ, ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్

పేదలకు మెరుగైన వైద్య సేవలే ధ్యేయం



రాష్ట్రంలోని పేదలకు ఎన్టీఆర్ వైద్యసేవ సంస్థ ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తా. వందలాది నెట్‌వర్క్ ఆస్పత్రుల ద్వారా వైద్య సేవలు విస్తృతం చేస్తాం. వైద్యం కోసం వచ్చే రోగులకు సంబంధిత ఆస్పత్రుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటాం. పేద వర్గాలకు సేవ చేసే పదవి అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, యువనేత లోకేశ్‌కు ధన్యవాదాలు.

- సీతంరాజు సుధాకర్, ఎన్టీఆర్ వైద్యసేవ చైర్మన్

విశాఖ అభివృద్ధికి కృషి



విశాఖ అభివృద్ధికి బృహత్తర ప్రణాళికలు రూపొందించి అమలుకు కృషి చేస్తా. ఇప్పటికే నగరంతోపాటు శివారు ప్రాంతాల్లో చేపడుతున్న పలు ప్రాజెక్టులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటాం. నగరం రద్దీ నేపథ్యంలో శివారు ప్రాంతాల్లో కొత్త టౌన్‌షిప్‌లు ఏర్పాటుకు ప్రతిపాదిస్తాం. నగరం, శివారు ప్రాంతాల్లో అన్ని వర్గాలకు మౌలిక వసతులు కల్పిస్తాం. దిగువ మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండేలా లేఅవుట్‌లు అభివృద్ధి చేసి ఇళ్ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందిస్తా. నాపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన సీఎం చంద్రబాబునాయుడు, యువ నేత లోకేశ్‌కు ధన్యవాదాలు.

- ఎం.ప్రణవ్‌గోపాల్, వీఎంఆర్డీఏ చైర్మన్

అల్లూరి జిల్లా

చిత్తశుద్ధితో పని చేస్తా..



సీఎం చంద్రబాబునాయుడు నాకు ఎంతో ఉన్నతమైన పదవి అప్పగించారు. నాకు అప్పగించిన పనిని బాధ్యతతో చిత్తశుద్ధితో పని చేస్తా. గిరిజనులతో పాటు మైదాన ప్రాంత ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కింది. సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు.

- సియ్యారి దొన్నుదొర, ఆర్టీసీ ప్రాంతీయ చైర్మన్

జీసీసీని మరింత బలోపేతం చేస్తా..



గిరిజన సహకార సంస్థ(జీసీసీ)ని మరింత బలోపేతం చేస్తా. జీసీసీ సేవలను గిరిజనులకు మరింత చేరువ చేస్తా. నాకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్‌కు రుణపడి ఉంటా. అలాగే ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, కూటమి నేతలకు ధన్యవాదాలు.

- కిడారి శ్రావణ్‌కుమార్, జీసీసీ చైర్మన్

విచ్చలవిడిగా గంజాయి

చోడవరంలో యథేచ్ఛగా అమ్మకాలు

- యువకులు, విద్యార్థులే టార్గెట్
- విక్రేతల్లో యువతులు ఉండడంపై పోలీసుల విస్మయం


పోలీసులకు పట్టుబడిన గంజాయి ప్యాకెట్లు (ఫైల్)

చోడవరం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి):

చోడవరంలో గంజాయి గుప్పుమంటోంది. గ్రామీణ ప్రాంతం కూడలిగా ఉన్న ఈ ప్రాంతంలో గంజాయి వ్యాపారం జోరుగా సాగుతున్నది. గంజాయి వ్యాపారులు యువత, విద్యార్థులను ఉపయోగించుకుని వ్యాపారం సాగిస్తున్నారు. ఇందులో యువతుల పాత్ర కూడా ఉండడం పోలీసు వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

అటు ఏజెన్సీ, ఇటు మైదాన ప్రాంతానికి మధ్యలో ఉండడంతో చోడవరం పట్టణం చాలా కాలంగా గంజాయి విక్రేతలకు అనువైన ప్రాంతంగా మారింది. కొంత కాలం వరకు గంజాయిని స్థానికంగా నిల్వ ఉంచి ఇక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు తరలించేవారు. ఇప్పుడు ఏకంగా చోడవరంలోనే విక్రయాలకు బరితెగించడంతో పట్టణంలో విచ్చలవిడిగా గంజాయి వాడకం పెరిగిపోయింది. ఫలితంగా ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువకులు, విద్యార్థులు గంజాయి వ్యసనం బారిన పడి విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. నియోజకవర్గ కేంద్రం గంజాయి తాగేవారికి, అమ్మేవారికి నిలయంగా మారిపోతుండడంపై స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. పట్టణంలో ఇటీవల గంజాయి సేవించే యువకుల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంపై స్థానికులు, పెద్దలు ఆందోళన చెందుతున్నారు. వారం రోజుల క్రితం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో గంజాయి సేవించిన నలుగురు యువకులు ఆ మత్తులో ఒకరినొకరు కొట్టుకోవడం చూసి స్థానికులు, ఇతర విద్యార్థులు సైతం బెంబేలెత్తిపోయారు.

కాలేజీ విద్యార్థులే టార్గెట్

గంజాయి సులభంగా దొరుకుతుండడంతో విద్యార్థులు ఒక్కొక్కరిగా దీనికి బానిసలుగా మారుతున్నట్టు సమాచారం. ఇటీవల వాట్సాప్ గ్రూపులలో గంజాయి తమ వద్ద ఉన్నదని, అవసరమైన వారు సంప్రతించాలంటూ కొందరు యువకులు మెసేజ్‌లు పెట్టడంతో ఆ యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. ఇక గంజాయి విక్రయిస్తున్నవారిలో యువతులు కూడా ఉండడంపై పోలీసులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించి ఇద్దరు యువతులను పోలీసులు విచారించి హెచ్చరించినట్టు తెలిసింది. ఏజెన్సీ నుంచి వచ్చే గంజాయి వ్యాపారులకు స్థానికంగా కొందరు షెల్టర్ ఇవ్వడం, ఇక్కడ నుంచి పోలీసుల నిఘా లేని సమయాల్లో సులభంగా అనకాపల్లి లేదా విశాఖనగరానికి గంజాయిని తరలించడంలో భాగస్వాములవుతున్నట్టు సమాచారం. వ్యాపారులు ఇతర ప్రాంతాలకు గంజాయి రవాణా చేయడంతో పాటు స్థానికంగా కళాశాల విద్యార్థులు, యువకులకు కూడా విక్రయిస్తున్నట్టు తెలిసింది. నియోజకవర్గ కేంద్రం కావడం, ఇక్కడ విద్యాసంస్థలు కూడా ఎక్కువగా ఉండడంతో ఎక్కువ మంది వివిధ మండలాల నుంచి చోడవరంలో చదువుకుంటున్నారు. ఇలా చదువు కోసం వచ్చే విద్యార్థులు ఈ గంజాయి వ్యసనానికి బానిసలుగా మారిపోతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. గతంలో పోలీసులు పట్టణంలోని విద్యార్థులు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో నిఘా ఉంచడంతో పాటు వారికి కౌన్సెలింగ్ కూడా ఇచ్చేవారు. తరువాత కాలంలో ఇతర కార్యక్రమాల్లో బిజీగా మారిన పోలీసులు వీటిపై పెద్దగా దృష్టి సారించడం లేదు. పోలీసు అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి గంజాయి విక్రేతలను అదుపు చేయడంతో పాటు గంజాయి వ్యసనానికి బానిసలుగా మారిపోతున్న యువతను గాడిలో పెట్టే దిశగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నీటి సంఘాల ఎన్నికలకు సమాయత్తం

- ఓటర్ల నమోదుకు నేటితో ముగియనున్న గడువు
- 13న ఓటర్ల తుది జాబితా ప్రకటన


తాండవ జలాశయం

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు జరుగుతున్నాయి. దీని కోసం రెవెన్యూ శాఖ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా రూపొందించే పనిలో నిమగ్నమైంది. ఓటర్ల నమోదుకు ఆదివారం సాయంత్రంతో తుది గడువు ముగియనుంది.

నీటి వినియోగదారుల సంఘాలకు జలాశయాలు, పంట కాలువల పరిధిలో నీటిని వినియోగించుకొనే రైతులు ఓటర్లుగా ఉంటారు. వారంతా ఓట్లు వేసి కమిటీలను ఎన్నుకోనున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో సాగునీటి సంఘాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి పంట కాలువలు, వంతెనలు ఇతరత్రా నిర్వహణ, మరమ్మతులు వారి ద్వారానే చేయించింది. అయితే 2019లో అధికార పగ్గాలు చేపట్టిన వైసీపీ సాగునీటి సంఘాలను గత ఐదేళ్లలో కనీసం ఉనికి లేకుండా చేసింది. గత ఐదేళ్లలో సాగునీటి సంఘాలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచే సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరపాలని నిర్ణయించి కసరత్తు చేస్తోంది. సాగునీటి సంఘాలకు పూర్వవైభవం తెచ్చి రైతులకు ప్రభుత్వం జవాబుదారీగా ఉండేలా చర్యలు చేపడుతోంది. జిల్లాలో ఇప్పటికే కలెక్టర్ విజయకృష్ణన్ నేతృత్వంలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణ కోసం రెవెన్యూ శాఖ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా రూపొందించే పనిలో నిమగ్నమైంది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో 2015లో ఆఖరి సారిగా సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. ఆ జాబితా ఆధారంగా చనిపోయిన రైతులు, భూమి అమ్ముకొని వలసల వెళ్లిపోయిన వారి పేర్లను తొలగించి ప్రస్తుతం జలాశయాల పరిధిలో ఉన్న ఆయకట్టుదార్లను ఓటర్ల జాబితాలో చేర్చుతున్నారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నారు. ఓటర్ల నమోదుకు ఆదివారం సాయంత్రంతో తుది గడువు ముగియనుంది. 11, 12 తేదీల్లో అభ్యంతరాలను పరిశీలించి తుది ఓటర్ల జాబితాను ... మిగతా 8వ పేజీలో

నత్తనడకన ఇళ్ల నిర్మాణం

డివిజన్‌లో 27,523 ఇళ్లు మంజూరు

- నిర్మాణాలు మొదలుపెట్టని వారు 8,391 మంది
- ఇళ్లు పూర్తి చేసిన లబ్ధిదారులు 11,031
- పునాదుల దశలో 4,400
- శ్లాబ్‌ల వరకు నిర్మించినవి 1,297
- లింటల్, రూఫ్ లెవల్ వరకు నిర్మించినవి 1,391
- పునాదులకు గోతులు తీసి ఆపినవి 1,013
- గత వైసీపీ ప్రభుత్వంలో బిల్లులు సకాలంలో ఇవ్వకపోవడం వల్ల జాప్యం

నర్సీపట్నం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి):

డివిజన్‌లో గత వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన కాలనీ ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. లేఅవుట్లు దూరంగా ఉండడం, గత ప్రభుత్వంలో సకాలంలో బిల్లులు అందకపోవడం, మౌలిక సదుపాయాలు లేని కారణంగా నిర్మాణాలు ముందుకు సాగలేదు.

డివిజన్‌లోని నర్సీపట్నం, నాతవరం, గొలుగొండ, మాకవరపాలెం, పాయకరావుపేట, నక్కపల్లి, కోటవురట్ల, ఎస్.రాయవరం, రావికమతం, రోలుగుంట, మాడుగుల, చీడికాడ మండలాలు, నర్సీపట్నం పురపాలక సంఘం కలిపి


నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు


కసిమి రోడ్డులోని బయపురెడ్డిపాలెంలో అసంపూర్తి నిర్మాణాలు

353 లేఅవుట్లు వేసి 27,523 మందికి ఇళ్లు మంజూరు చేశారు. లేఅవుట్లు ఊరికి దూరంగా ఉండడంతో ఇళ్లు కట్టుకోవడానికి లబ్ధిదారులు ముందుకు రాలేదు. నిర్మాణానికి పెట్టుబడి పెరిగిపోవడంతో ప్రభుత్వం ఇస్తున్న రూ.1.8 లక్షలు సరిపోవడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన సింగిల్ బెడ్‌రూమ్ ప్లాన్ ప్రకారం కట్టుకున్నా మరో ఆరు లక్షల రూపాయలు అదనంగా ఖర్చు చేస్తే గాని ఇంటి నిర్మాణం పూర్తి కాదని వాపోతున్నారు.

40 శాతం మాత్రమే నిర్మాణాలు పూర్తి

డివిజన్‌లో గత ప్రభుత్వంలో 27,523 కాలనీ ఇళ్లు మంజూరు కాగా, గత నాలుగేళ్లలో కేవలం 11,031 మాత్రమే పూర్తయ్యాయి. శ్లాబ్‌లు పూర్తయినవి 1,297, రూఫ్ లెవెల్‌లో ఉన్న ఇళ్లు 1,093, లింటల్ స్థాయిలో 298, పునాదుల నిర్మాణంలో 4,400, గోతులు తీసి వదిలేసినవి 1,013 ఉన్నాయి. ఇళ్ల నిర్మాణాలు మొదలుపెట్టని లబ్ధిదారులు 8,391 మంది ... మిగతా 8వ పేజీలో

'ప్రగడ'కు పదవిపై సంబరాలు

» ఎలమంచిలిలో స్వీట్లు పంచిపెట్టిన టీడీపీ శ్రేణులు

» కష్టపడి పనిచేసే వారిని పార్టీ తప్పక గుర్తిస్తుందన్న మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు



పప్పల చలపతిరావుకు స్వీట్లు తినిపిస్తున్న పార్టీ శ్రేణులు

ఎలమంచిలి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా టీడీపీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావును నియమించడం పట్ల టీడీపీ శ్రేణులు శనివారం ఇక్కడ సంబరాలు జరుపుకున్నారు. ఇక్కడి పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు సమక్షంలో తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సీట్లు పంచిపెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల నాయకత్వం వర్థిల్లాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ క్రమశిక్షణకు టీడీపీ మారుపేరుగా పేర్కొన్నారు. పార్టీ కోసం సేవలందించిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని చెప్పడానికి ప్రగడకు వచ్చే పదవే ఓ ఉదాహరణ అన్నారు. ప్రగడ నాగేశ్వరరావుకు నియోజకవర్గ టీడీపీ బాధ్యతలు అప్పగించిన నాటి నుంచి ఆయన అందరినీ సమష్టిగా ముందుకు తీసుకు వెళ్లడంతో పాటు పార్టీ పటిష్టతకు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఇది గుర్తించే పార్టీ అధిష్ఠానం సముచిన స్థానం కల్పించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొఠారు సాంబ, రాజాన సూర్యనాగేశ్వరరావు, ఆడారి ఆదిమూర్తి, బొద్దపు శ్రీనివాసరావు, నమ్మి రమణ, కౌన్సిలర్ రామకృష్ణ, పిల్లా గంగాధర్, గొర్లె బాబూరావు, నానేపల్లి సుబ్బయ్యనాయుడు, సూరకాసుల రమణ, ఖన్నా సాహెబ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజ్ చేసిన ఇసుక లారీలు విడుదల

» ఎటువంటి జరిమానా లేకుండా వదిలేసిన వైనం

» మైనింగ్ అధికారులతో పాటు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన తర్వాతే విడుదల నిర్ణయం : తహసీల్దార్



ఇటీవల సీజ్‌చేసిన లారీలు (ఫైల్)

అచ్యుతాపురం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మైనింగ్ అధికారులతో పాటు ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ లారీల రికార్డులపై సంతృప్తి చెందిన తర్వాతే ఇసుక లారీలను జరిమానా లేకుండా విడుదల చేశామని తహసీల్దార్ జీవీ జనార్దన్ శనివారం తెలిపారు. ఈనెల 16న శ్రీకాకుళం జిల్లా, ఒడిశా సరిహద్దుల్లో గల భామిని ఇసుక ర్యాంప్ నుంచి నాలుగు భారీ లారీలతో ఇసుకను అచ్యుతాపురం మండలం వెదురువాడ తేగా, వేర్బిడ్జి వద్ద ఆర్ఐ సోమేశ్‌కుమార్, వీఆర్వో శశి సీజ్ చేశారు. ముందుగా ఈ లారీలను తహసీల్దార్ కార్యాలయం వద్దకు తీసుకురావడానికి సదరు యజమానులు అంగీకరించ లేదు. దీంతో రెవెన్యూ సిబ్బంది అచ్యుతాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి సహకారంలో నాలుగు లారీలను అచ్యుతాపురం తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. మూడు రోజుల పాటు ఆ లారీలు అక్కడే ఉన్నాయి. అయితే శనివారం ఉదయానికి అవి కనిపించలేదు. దీనిపై ఆరా తీయగా, శుక్రవారం రాత్రి వాటిని తహసీల్దార్ జనార్దన్ ఆదేశాల మేరకు వదిలేశారని తెలిసింది. దీనిపై తహసీల్దార్‌ను వివరణ కోరగా ఈ లారీల్లో ఒడిశా నుంచి ఇసుకను తెచ్చారన్నారు. ఒడిశా నుంచి తెచ్చిన ఇసుకను ఎక్కడైనా విక్రయించుకోవచ్చని తెలిపారు. కేవలం ఆంధ్రలో ఇసుక మాత్రమే ఉచితం అని పేర్కొన్నారు. ముందుగా ఈ లారీలను సీజ్ చేయడానికి తాను పోలీసులకు అనుమతి ఇచ్చానని చెప్పారు. ఆ తర్వాత మైనింగ్ అధికారులతో పాటు ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. వారు లారీ రికార్డులపై సంతృప్తి చెందిన తర్వాతే శుక్రవారం రాత్రి ఫైన్ కట్టించుకోకుండా లారీలను విడుదల చేశామని ఆయన స్పష్టం చేశారు.

శ్రీప్రకాష్‌లో ఘనంగా ముగిసిన రిమ్‌జిమ్ వేడుకలు



వివిధ పోటీల్లో విజేతలతో అతిథులు, సీహెచ్.విజయ్‌ప్రకాష్

పాయకరావుపేట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు ఉన్నత స్థితికి చేరేందుకు విజయాలు ఎంతో ప్రేరణ ఇస్తాయని లీఫైస్ ఫార్మా కంపెనీ డైరెక్టర్ ఎంవీ రామకృష్ణ అన్నారు. స్థానిక శ్రీప్రకాష్ విద్యా సంస్థల్లో గత ఐదు రోజులుగా నిర్వహించిన రిమ్‌జిమ్-2024 వేడుకలు శనివారం ఘనంగా ముగిశారు. ఈ వేడుకలకు అతిథులు ఎంవీ రామకృష్ణతోపాటు డక్కన్ కెమికల్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆర్. బంగారుబాబు, 6వ ఆంధ్రా నేవల్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ సీడీఆర్ అక్షయ్ అరుణ్ హాజరై ప్రసంగించారు. అనంతరం గత ఐదు రోజులుగా నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అతిథులకు విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్ జ్ఞాపికలు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. సీనియర్ ప్రిన్సిపాల్ ఎంవీవీఎస్ మూర్తి, ప్రోగ్రామ్ కన్వీనర్ ప్రసూన మౌళి, అకడమిక్ ఇన్‌చార్జిలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

మా భూములను ఆక్రమించాలని చూస్తున్నారు

లింగరాజుపాలెం గ్రామానికి చెందిన దళిత రైతులు



పెదఉప్పలం రెవెన్యూలో చదును పనులను అడ్డుకుంటున్న దళిత రైతులు

ఎస్. రాయవరం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదఉప్పలం రెవెన్యూలోని 416-1, 416-3 సర్వే నెంబర్లలో ఉన్న తమ ఆరు ఎకరాల భూమిని కొంతమంది పెద్దలు కలిసి ఆక్రమించాలని చూస్తున్నారని, లింగరాజుపాలెం గ్రామానికి పలువురు దళిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముళ్ల చెట్లను తొలగించడమే కాకుండా తమ భూములను ఆ క్రమిస్తున్న విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన గంపల సాయికుమార్, గంట్యాడ మంగాదేవి, తొమ్మండ్రి కృష్ణవేణి, చోడిపల్లి అప్పలరాజు శనివారం వెళ్లి ఈ పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లనుంచి ఖాళీగా ఉన్న తమ భూముల పక్కనే ఉన్న కొంతమంది చదును చేయడం పేరిట తమవైపు వచ్చేస్తున్నారని వారు ఆరోపించారు. దీనిపై తహసీల్దార్‌తో పాటు జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేస్తామన్నారు. నలమటి పోతయ్య, చవ్వేటి నాగమణి, చిందాడ గణేష్, చవ్వేటి నాగేంద్ర, నలమతి నాగమణి పాల్గొన్నారు.

17 గ్రామాలకు తాగునీటి కష్టాలు

» పురుషోత్తపురం వద్ద పాడైన ప్రధాన పైపులైన్ » ఆర్‌వో ప్లాంట్ల వద్దకు పలువురు పరుగు » ట్యాంకర్ల కోసం మహిళలు ఎదురుచూపు



ఎలమంచిలిలోని ఆర్‌వో ప్లాంటు వద్ద తాగునీటి కోసం క్యూ

ఎలమంచిలి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పట్టణంతో పాటు మండలంలోని సుమారు 17 గ్రామాల ప్రజలకు శనివారం తాగునీటి ఇబ్బందులు తప్పలేదు. పురుషోత్తపురం వద్ద తాగునీటిని సరఫరా చేసే ప్రధాన పైపులైన్ దెబ్బతినడంతో కుళాయిల నుంచి నీరు రాలేదు. దీంతో రెండు రోజులుగా తాగునీటికి జనం అష్టకష్టాలు పడుతున్నారు. అందునా ఎలమంచిలి పట్టణంలో ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉంది. చేతి బోర్లు అందుబాటులో లేని కొందరు ఆర్‌వో ప్లాంట్ల వద్ద క్యూ కడుతున్నారు. మంచినీటి ట్యాంకర్ల కోసం క్లబ్ రోడ్డు, ధర్మవరం ప్రాంతాల్లోని మహిళలు ఖాళీ బిందెలతో ఎదురు చూడాల్సి వచ్చింది. కాసేపటికి ఒక ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేసినా ఎటుకూ చాల లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే, పురుషోత్తపురం వద్ద పాడైన పైపులైన్ మరమ్మతు పనులను సదరు సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. శనివారం రాత్రికి ఈ పనులు పూర్తయ్యే అవకాశం ఉందని, ఆదివారం కుళాయిల ద్వారా నీటిని విడుదల చేసేందుకు ప్రయత్నిస్తామని మునిసిపల్ అధికారులు తెలిపారు.



క్లబ్ రోడ్డులో వాటర్ ట్యాంకు వస్తుంది మహిళలు ఉంచిన ఖాళీ బిందెలు

మార్షల్ ఆర్ట్స్‌లో అచ్యుతాపురం విద్యార్థులకు పతకాలు



జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు

అచ్యుతాపురం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): గుజరాత్‌లో ఈ నెల ఐదు నుంచి ఏడో తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి కుడో మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో అచ్యుతాపురం యంగ్ ఇండియన్స్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతి చూపారు. ఈ పోటీలకు అచ్యుతాపురం మండలం నుంచి ఏడుగురు విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో అచ్యుతాపురానికి చెందిన కె.అక్షిత్ వర్మ బంగారు పతకం, నునపర్తికి చెందిన గొర్లి వంశీ సిల్వర్ పతకం, కె.ప్రహిర్షిత, బి.మణికంఠ, వి. హృత్విక్, కె. పవన్ సునయన బ్రాంజ్ మెడల్స్ సాధించారు. వీరిలో కె.అక్షిత్ వర్మ, గొర్లె వంశీలు ఈనెల పదో తేదీ నుంచి 12 వరకు గుజరాత్‌లో జరగనున్న అక్షయ్ కుమార్ 16వ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటారని ఏపీ కుడో అసోసియేషన్ అధ్య క్షులు అల్లూరి శశిధర్, విశాఖపట్నం కుడో అసోసియే షన్ డైరెక్టర్ మొల్లి తులసీరావు, గొర్లె పుష్పరాజ్ తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను వీరంతా శనివారం అచ్యుతాపురంలో అభినందించారు.

రసవత్తరంగా రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు



నక్కపల్లిలోని మైదానంలో సాగుతున్న హాకీ పోరు

నక్కపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. రెండో రోజైన శనివారం అండర్ -14 బాలికలు, బాలుర విభాగంలో పలు జట్ల మధ్య హోరా, హోరీ పోరు జరిగింది. బాలికల విభాగంలో నెల్లూరుపై శ్రీకాకుళం, ప్రకాశంపై విశాఖ జట్టు, పశ్చిమగోదావరి జట్టుపై వైఎస్సార్ కడప జిల్లా జట్టు, విజయనగరంపై కర్నూలు జట్టు విజయం సాధించాయి. కృష్ణా జిల్లా, తూర్పుగోదావరి జిల్లా జట్ల మధ్య పోటీ టైగా ముగిసింది. శ్రీకాకుళంపై కృష్ణా జిల్లా జట్టు, నెల్లూరుపై తూర్పుగోదావరి జిల్లా, చిత్తూరుపై విశాఖ, గుంటూరుపై వైఎస్సార్ కడప జట్టు విజయం సాధించాయి. క్వార్టర్ ఫైనల్‌లో విజయనగరంపై వైఎస్సార్ కడప జిల్లా జట్టు, కృష్ణా జిల్లా జట్టుపై చిత్తూరు, తూర్పుగోదావరి జిల్లా జట్టుపై విశాఖ, గుంటూరుపై కర్నూలు జట్టు విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకున్నాయని నిర్వాహకులు ప్రకటించారు.

బాలుర విభాగంలో ప్రకాశం జిల్లా జట్టు కర్నూలు జట్టుపై విజయం సాధించగా, అనంతపురంపై విశాఖ జట్టు విజయదుందుభి మోగించింది. శ్రీకాకుళంపై చిత్తూరు, కృష్ణా జిల్లా జట్టుపై వైఎస్సార్ కడప, విజయనగరంపై కర్నూలు, ప్రకాశం జట్టుపై తూర్పుగోదావరి జిల్లా జట్టు, పశ్చిమ గోదావరి జిల్లా జట్టుపై విశాఖ, గుంటూరుపై చిత్తూరు, నెల్లూరుపై వైఎస్సార్ కడప జిల్లా జట్టు విజయం సాధించాయి. బాలుర విభాగానికి సంబంధించి వైఎస్సార్ కడప జిల్లా, తూ.గో., చిత్తూరు, విశాఖ జిల్లాల జట్లు సెమీస్‌కు చేరాయి. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తిరాజు, జిల్లా సెక్రటరీ నాగేశ్వరరావు, బీఎస్ హాకీ క్లబ్ వ్యవస్థాపకులు బలిరెడ్డి సూరిబాబు, సెక్రటరీ కొల్నాటి తాతాజీ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

ఓ వైపు వృథా.. మరోవైపు వ్యధ

» ఎలమంచిలి మునిసిపాలిటీలో కుళాయిల దుస్థితి

» వార్డుల్లో తాగునీటికి కటకట

» అధికారుల పర్యవేక్షణ శూన్యం



వెంకటాపురంలో ట్యాపులు లేక వృథాగా పోతున్న తాగునీరు



కొక్కిరాపల్లిలో కుళాయికి గుడ్డపీలికలు చుట్టిన దృశ్యం

ఎలమంచిలి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక మునిసిపాలిటీలో అధికారుల తీరుతో లక్షలాది లీటర్ల తాగునీరు వృథాగా పోతోంది. చివరికి కుళాయిలనుంచి నీరు వృథాగా పోకుండా స్థానికులు గుడ్డపీలికలను అడ్డుగా పెట్టి అరికట్టాల్సిన దుస్థితి నెలకొంది. వార్డుల్లో ఓవైపు గుక్కెడు తాగునీరు దొరక్క ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే..మరికొన్ని చోట్ల కుళాయిల నుంచి నీరు వృథాగాపోతున్నా అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తుండడం వి మర్శలకు తావిస్తోంది. మునిసిపాలిటీ పరిధి 25 వార్డుల్లో విస్తరించి సుమారు 50 వేలకు పైగా జనాభా ఉంది. అలాగే, మండలంలోని పలు గ్రామాల ప్రజలకు ప్రతి రోజూ సుమారు 20 లక్షల లీటర్ల తాగునీటిని సరఫరా చేస్తున్నట్టు అధికారుల అంచనా. స్థానిక మునిసిపాలిటీలోఅధిక శాతం వార్డుల్లో, గ్రామాల్లో తాగునీటి కుళాయిలకు ట్యాప్‌లు లేకుండానే దర్శనమిస్తున్నాయి. దీంతో నీరంతా వృథాగా పోతుంది. సుమారు లక్ష లీటర్ల నీరు కాలువల్లో కలిసిపోతున్నట్టు తెలుస్తోంది. వీధి కుళాయిల నిర్వహణ తీరును రోజూ పర్యవేక్షించాల్సిన బాధ్యత మునిసిపల్ సిబ్బందితోపాటు పంచాయతీల సిబ్బందిపైనా ఎంతైనా ఉంది. కానీ, వీరి మధ్య సమన్వయం అంతంత మాత్రంగా ఉండడంతో నీటి వృథాను అరికట్టడంలో విఫలమవుతున్నారు. మరోవైపు వార్డుల్లో తాగునీటి కుళాయిలకు ట్యాప్‌లు వేసినా స్థానికులు కొందరు అవగాహన లోపంతో తొలగించడం, కొందరు కుర్రకారు కారణంగా ట్యాప్‌లను పగులగొట్టడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. ఈనేపథ్యంలో ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ ఉండాలని పలువురు కోరుతున్నారు. మునిసిపాలిటీతో పాటు మండలంలోని గ్రామాల్లోనూ నీటి వృథాను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

సాగునీటి సంఘాల ఓటరు జాబితా విడుదల



రైతు ఓటరు జాబితాను విడుదలచేస్తున్న తహసీల్దార్ తిరుమలబాబు

కోటవురట్ల, నవంబర్ 9 (ఆంధ్రజ్యోతి): సాగునీటిసంఘాలకు ఈ నెల 23వ తేదీన జరగనున్న ఎన్నికల సంబంధించి ఓటరు జాబితాను శనివారం సాయంత్రం తహసీల్దార్ తిరుమలరావు విడుదల చేశారు. ఆ వివరాలిలాఉన్నాయి. తాండవ రిజర్వాయర్ సంబంధించి 12,13,14,15 స్థానాలకు పాములవాక, బాపిరాజుకోత్తపల్లి, జల్లూరులో ఎన్నికలు జరగనున్నాయి. దుర్గాడ ఛానల్ ఒకటో సెగ్మెంట్‌కు వేములపూడిలో ఎన్నికలు నిర్వహించనున్నారు. 2 నుంచి 5 సెగ్మెంట్స్‌లకు యండపల్లి, జల్లూరుసుంకపూర్, తంగేడు, లింగాపురంల్లో ఎన్నికలు జరగనున్నాయి. మైనర్ ఇరిగేషన్‌కుసాగునీటి సంఘాలకు సుంకపూర్, జల్లూరు, తంగేడు, కోటవురట్ల, రాజుపేట, కైలాసపట్నం, చౌడువాడ మైనర్ ఇరిగేషన్ ఛానల్స్‌కు సంబంధించి ఎన్నికల నిర్వహణకు కోసం రైతులకు చెందిన ఓటర్ల జాబితాను సిద్ధం చేసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎదుట నోటీసు బోర్డులో ఉంచారు. ఎన్నికల పోలింగ్ నిర్వహించే గ్రామాలకు సంబంధించి సచివాలయాల వద్ద ఈ జాబితాలు ప్రదర్శనకు ఉంచినట్టు తహసీల్దార్ తెలిపారు. ఓటరులకు ఎటువంటి అభ్యతరాలు ఉంటే ఈనెల 12 తేదీన ఫిర్యాదు స్వీకరిస్తున్నట్టు తెలిపారు.

చురుగ్గా టీడీపీ సభ్యత్వ నమోదు



పెంటకోటలో కార్యకర్తలకు సభ్యత్వ కార్డులు అందజేస్తున్న నాయకులు

పాయకరావుపేట రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలో టీడీపీ సభ్యత్వ నమోదు చురుగ్గా సాగుతోందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు అన్నారు. మండలంలోని పెంటకోట గ్రామంలో శనివారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ఏ పార్టీ చేయని విధంగా రూ. 100 చెల్లించిన క్రియాశీలక సభ్యులకు రూ. 5లక్షల బీమా సదుపాయం తెలుగుదేశం పార్టీ కల్పిస్తోందన్నారు. కార్యకర్తలు, నాయకులు అత్యధిక మంది సభ్యత్వాలు నమోదయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిక్కాల శ్రీనివాసరావు, కంకిపాటి వెంకటేశ్వరరావు, గేదెల అప్పలరాజు, గండపర్తి గోవిందు, వేములపూడి అప్పారావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో ప్రసవాలు జరిగేలా చూడాలి : డీఎంహెచ్‌వో



పెనుగొల్లు పీహెచ్‌సీలో రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో

ఎస్. రాయవరం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): పీహెచ్‌సీల్లో అధిక సంఖ్యలో ప్రసవాలు జరిగేలా చూడాలని జిల్లా వైద్యాధికారి కె. బాలాజీ ఆదేశించారు. మండలంలోని పెనుగొల్లు పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీల్లో గర్భిణులకు సేవలందించాలన్నారు. టీబీ, లెప్రసీ కేసుల విషయంలో ఎప్పటికప్పుడు ఫీల్డ్‌లోకి వెళ్లి పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. తరువాత పీహెచ్‌సీకి చెందిన రికార్డులను తనఖీ చేశారు. అనంతరం మందులతో పాటు ల్యాబ్ ఐఎల్ఆర్ గది, ఆపరేషన్ థియేటర్‌లో ఉన్న వసతులను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి రాజేశ్వరి, సిబ్బంది శ్రీనివాస్, ఆదినారాయణమూర్తి, నాగరత్నం, సుబ్బారావు, అనిల్, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నక్కపల్లి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంపాడు హైవే టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్టు స్థానిక ఎస్ఐ సన్నిబాబు తెలిపారు. దీనికి సంబంధించి ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. నాతవరానికి చెందిన అంకురెడ్డి నూకరాజు కుమారుడు రాజబాబు (30) ఏడేళ్ల కిందట ఇంటి నుంచి వెళ్లిపోయి ట్రాన్స్‌జెండర్‌గా మారి, రాధిక పేరుతో తునిలో ఉంటున్నారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో రాజబాబు (రాధిక) తోటి ట్రాన్స్‌జెండర్లతో కలిసి వేంపాడు టోల్‌ప్లాజా వద్ద భిక్షాటనకు వెళ్లారు. అక్కడ విశాఖ నుంచి తునివైపు వెళ్తన్న బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్టు ఎస్ఐ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం చేసి అప్పగించారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపనలో పాల్గొన్న కూటమి నేతలు

ఎలమంచిలి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పులపర్తి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న ఈ పనులకు కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే రెండు గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని సదరు నాయకులు పేర్కొన్నారు.

జూనియర్ అటవీ అధికారుల సంఘం నూతన కార్యవర్గం



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

నర్సీపట్నం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): జూనియర్ అటవీ అధికారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో సంఘం అధ్యక్షుడిగా ఎం.సింహాచలం, ఉపాధ్యక్షుడిగా కె.లక్ష్మణ్‌కిరణ్, కార్యదర్శిగా ఆర్.లక్ష్మణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్.సన్యాసిరావు, సంయుక్త కార్యదర్శిగా కె.సంధ్యారాణి, కోశాధికారిగా డి.గోపి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్కిల్ రిప్రజంటేటివ్ ఆర్.వినోద్‌కుమార్, జోనల్ సెక్రటరీ కె.శివప్రసాద్ పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో డివిజన్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకరించాలి



ఆలయ నిర్మాణపనులు పరిశీలిస్తున్న వైస్ఎంపీపీ గోవిందరావు తదితరులు

ఎస్. రాయవరం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి సహకరించాలని వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు కోరారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ గ్రామంలో స్థానికులు, దాతల సహాయంతో రూ. 1.25 కోట్లతో నూతనంగా అయ్యప్పస్వామి వారి ఆలయాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. గ్రామంలో ఆలయ నిర్మాణానికి పినపాత్రుని దొరయ్య కుటుంబ సభ్యులైన నూకరాజు, కొండయ్య, తాతీ సుమారు రూ. 50 లక్షల విలువ గల 16 సెంట్ల స్థలాన్ని ఉచితంగా అందజేశారన్నారు. అలాగే గ్రామస్థులు, దాతల ద్వారా ఇప్పటికి వరకూ రూ.40 లక్షలు విరాళాలు వచ్చాయన్నారు. వీటిలో రూ.25 లక్షలతో ఆలయ నిర్మాణ పనుల జరిగాయన్నారు. మరో మూడు, నాలుగు నెలల్లో ఆలయం నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మండల ప్రజలందరూ ఈనిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్కోజు ఆదిమూర్తి, యల్లపు నాగు తదితరులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన వేంకటేశ్వరస్వామి ఆలయం



దర్శనం చేసుకుంటున్న భక్తులు

ఎస్. రాయవరం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక వైభవ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం శనివారం భక్తులతో కిటకిలాడింది. కార్తీకమాసం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. గోవింద నామాన్ని స్మరిస్తూ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న సంతర్పణలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసేవారికి పట్టం

» గవర కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన మళ్ల సురేంద్ర సత్కారంలో ఎంపీ సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్యే పీలా


సురేంద్రను సత్కరించిన ఎంపీ సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

తుమ్మపాల, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన మళ్ల సురేంద్రను శనివారం ఎంపీ సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్య నారాయణ అభినందించారు. ఇక్కడి ఎంపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్ర మంలో ఆయనకు దుశ్శాలువాలను కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పట్ల విధేయతతో పనిచేసిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. మళ్ల సురేంద్ర పార్టీకి అందించిన సేవలు గొప్పవని అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ, పోలారపు త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు జట్లు ఎంపిక

» ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రాంతాల నుంచి బాలబాలికలు హాజరు
» 16 నుంచి మూడు రోజుల పాటు చిత్తూరు జిల్లాలో నిర్వహణ


రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన జట్లు

కొత్తూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలం కొత్తూరులోని ఏఎంఏఎల్ కళాశాలలో శనివారం రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు జట్లను ఎంపిక చేశారు. విశాఖ ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రాంతాల నుంచి బాల, బాలికలు హాజరుకాగా, వేర్వేరుగా ఎంపిక చేసినట్టు కళాశాల వ్యాయామ అధ్యాపకుడు కేవీఎస్ నాయుడు తెలిపారు. ఈనెల 16 నుంచి మూడు రోజుల పాటు చిత్తూరు జిల్లాలో జరగనున్న 19 ఏళ్లలోపు బాలబాలిక పోటీల్లో వీరు పాల్గొననున్నారని వివరించారు. ఎంపికైన వారిని కళాశాల అధ్యక్ష, కరస్పాండెంట్లు కేఎస్ఎన్ మంగరాజు, దాడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయబాబు, వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్ కుమార్ తదితరులు అభినందించారు.

బాలుర జట్టుకు ఎంపికైన వారు

కె.రామచరణ్, పి.జయవర్ధన్, ఎల్‌పీఎస్ఎస్ నాయుడు. ఆర్.దీపక్‌సాయి, ఆర్.ఓం ప్రకాష్, జి.హరీష్, ఎంపీఎం గణేష్, ఎస్ఎన్‌వీకే రాజ్, పి.జానకిరామ్, వి.అనిల్‌కుమార్, జి.హర్ష, పి.కిశోర్, ఎల్.రమణమూర్తి, బి.గౌతమ్, పీఆర్ దేవ్, జి.మోహన్‌కుమార్.

బాలిక జట్టుకు ఎంపికైన వారు

సీహెచ్.దివ్య, ఎం.హేమనందిని, వై.తులసీ, పి.భాను, పి.ధనలక్ష్మి, పి.జయలక్ష్మి, కె.సాత్విక, పి.వెంకటలక్ష్మి, ఎస్‌కే మహేశ్వరి, జి.నాగమణి, ఎస్‌కే చిన్నారి, ఎస్.ఝాన్సీ, ఎస్.జయశ్రీ, వి.వెంకటలక్ష్మి, యు.మాధవి.

నేటి నుంచి పెరిగిన ధరలపై సీపీఎం నిరసన



సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ శ్రీరామ్

అనకాపల్లి టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పెరిగిన ధరలకు నిరసనగా ఆదివారం నుంచి ప్రచారం నిర్వహిస్తామని సీపీఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ తెలిపారు. మహా సభల్లో భాగంగా ఇక్కడి దొడ్డి రామునాయుడు భవనంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. పెంచిన ధరలను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించాలని డిమాండ్ చేశారు. రాబోయే మూడేళ్ల కాలంలో పల్లెలు, పట్టణాల్లో సమస్యల పై విస్తృతంగా పోరాటం నిర్వహించేందుకు మహాసభ నిర్ణయించినట్టు చెప్పారు. ముఠా, పార్శిల్, మునిసిపల్, రవాణా, స్కీం వర్కర్లు, విద్యా రంగం, వైద్య రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటాలు సాగిస్తామన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ కన్వీనర్ గంటా శ్రీరామ్, సభ్యులుగా కాళ్ల తేలయ్యబాబు, బి.ఉమామహేశ్వరరావు, పెంటకోట శ్రీనివాసరావు, కనకాల అప్పలరాజు, జి.సుభాషిణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సబ్బవరం : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపోరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీపీఎం మండల నాయకురాలు ఉప్పాడ సత్యవతి తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఇక్కడ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర సోంబాబు, పి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ భూములు ఆక్రమించి కేసుల్లో చిక్కుకోవద్దు'


ఇరువాడలో సభలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ చిన్నికృష్ణ

సబ్బవరం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రీ సర్వే అనంతరం తలెత్తిన భూ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని తహసీల్దార్ బి.చిన్నికృష్ణ తెలిపారు. మండలంలోని ఇరువాడలో శనివారం జరిగిన రెవెన్యూ గ్రామ సభలో మాట్లాడారు. రైతుల పట్టా భూముల సమస్యలు పరిష్కారిస్తామని, అయితే ప్రభుత్వ భూములు జోలికి వెళ్లి కేసుల్లో చిక్కుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా పలువురు అర్జీలను సమర్పించారు. రీ సర్వే డీటీ గణేశ్, సర్పంచ్ బలిరెడ్డి లక్ష్మి, ఉప సర్పంచ్ బీఎస్ ప్రసాద్, ఎంపీటీసీ కర్రి అప్పారావు, స్థానిక నాయకులు బలిరెడ్డి కనకరాజు, రేసుపూడి రామణ, బలిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్య ద్వారా నైపుణ్యాభివృద్ధి


మహ్మద్ అబ్దుల్లాను సత్కరిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఉన్నత విద్యనభ్యసించడం వల్ల నైపుణ్యాన్ని, జ్ఞానాన్ని పెంచుకోవచ్చునని తద్వారా మెరుగైన అవకాశాలు సంపాదించుకోవచ్చునని కాండ్యూర సంస్థ సీఈవో మహ్మద్ అబ్దుల్లా అన్నారు. శనివారం డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఉన్నత విద్య, మెరుగైన ఉద్యోగావకాశాలపై ఏర్పాటైన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఆలోచనపరంగా ఇంగ్లీషును ప్రథమ భాషగా మలుచుకోవడం వల్ల కమ్యూనికేషన్ స్కిల్స్, ఆత్మ విశ్వాసం పెంచుకోవచ్చునన్నారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్‌లో ఉండగానే విద్యార్థులు తమ భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ వైకుంఠరావు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

గ్రోయిన్లు, పంట కాలువలకు మరమ్మతులు

» ఎమ్మెల్యే 'కొణతాల'


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

కొత్తూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సాగునీటి సంఘాల ఎన్నికలపై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనకాపల్లి రింగు రోడ్డు గల జనసేన పార్టీ కార్యాలయంలో వీరు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పంట కాలువల్లో కనీసం పూడిక కూడా తీయించలేదన్నారు. దీంతో అన్నదాతలు నష్టపోయారన్నారు. త్వరలోనే అనకాపల్లి, కశింకోట మండలాల్లో రూ.ఆరు కోట్లతో గ్రోయిన్లు, పంట కాలువల మరమ్మతులు చేయించనున్నామన్నారు. పార్టీలకు అతీతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

పార్కింగ్ చేసి ఉన్న కారు దగ్ధం


కారుకు అంటున్న మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

అనకాపల్లి టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక గాంధీనగరం ఇన్‌కంట్యాక్స్ వీధిలో శనివారం మధ్యాహ్నం ఓ కారు నుంచి పొగలు వ్యాపించాయి. స్థానికులు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు. ఈ రోడ్డు పక్కన చాలా కాలంగా ఆ కారు పార్కింగ్ చేసి ఉంది. ఆ కారు ఎస్.నారాయణ అనే వ్యక్తి పేరున ఉందని, సకాలంలో సిబ్బంది మంటలను ఆర్పివేశారని అగ్నిమాపక అధికారి పి.నాగేశ్వరరావు తెలిపారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

పదవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీవిద్య



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీవిద్య

అనకాపల్లి టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పదవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీవిద్య సూచించారు. లీగల్ లిటరసీ డే సందర్భంగా శనివారం స్థానిక న్యాయ స్థానంలో జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. పెరుగుతున్న టెక్నాలజీకి సంబంధించిన చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాలన్నారు. న్యాయ శాస్త్ర విజ్ఞానం గురించి తెలుసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు జరిగే విధానం, వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన ఉంటే మోసపోయే అవకాశం ఉండదని ఆమె స్పష్టం చేశారు. ఈ సదస్సులో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంజేవీఎస్ కుమార్, కార్యదర్శి దుర్గారావు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

టెన్నికాయిట్ పోటీలకు సబ్బవరం విద్యార్థులు


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయ సిబ్బంది

సబ్బవరం, నవంబరు 9 : ఇక్కడి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల అనకాపల్లిలోని గవరపాలెం జీవీఎంసీ హైస్కూల్ మైదానంలో జరిగిన అండర్-14, అండర్-17 విభాగాల ఎంపిక పోటీల్లో విద్యార్థులు జి.అఖిలేష్‌కుమార్, జి.మనోజ్‌కుమార్, ఎ.ప్రియాంక, కె.వెంకటలక్ష్మి, బి.గ్రీష్మ, కె.రేవతి, పి.దీపిక అద్భుతంగా ఆడడంతో రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్టు చెప్పారు. ఏలూరులోని చింతలపూడి జీహెచ్ఎస్ పాఠశాలలో జరగనున్న పోటీల్లో తరలి వెళ్లినట్టు హెచ్‌ఎం ఎస్.తిరుపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా వారిని హెచ్‌ఎంతో పాటు పీడీ అబ్దుల్ రెహ్మాన్, ఎస్ఎంసీ చైర్మన్ జి.శంకరరావు, వైస్ చైర్మన్ జ్యోతి తదితరులు అభినందించారు.

ఏలేరు కాలువలో పడి రైతు మృతి

కశింకోట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తూ ఏలేరు కాలువలో పడి రైతు మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి ఎస్ఐ మనోజ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జి.భీమవరం పంచాయతీ సింగవరం గ్రామానికి చెందిన దాసరి ఆనంద్(53) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటిలాగే శనివారం ఉదయం కూడా పశువులను మేత నిమిత్తం చేనుల్లోకి తోలుకువెళ్లాడు. గేదెలు ఏలేరు కాలువ ఒడ్డు వద్దకు వెళుతుండగా తోలే క్రమంలో ఏలేరు కాలువలో ప్రమాదవశాత్తూ పడిపోయాడు. ఆనంద్‌కు ఈత రాకపోవడంతో అక్కడికక్కడే చనిపోయాడని తెలిపారు. మృతుడు భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మనోజ్‌కుమార్ చెప్పారు. మృతుడుకి ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిలో చిన్న కుమారుడు మోహన్‌ను శుక్రవారం రాత్రి పాము కాటువేయడంతో ఆయన కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. ఇంతలో ఆనంద్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులంతా విషాదంలో మునిగిపోయారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప అంబలం పూజ


అయ్యప్ప అంబలం పూజ నిర్వహిస్తున్న గురుస్వాములు

అనకాపల్లి టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మళ్ల జగన్నాథం కల్యాణ మండపంలో శనివారం రాత్రి అయ్యప్పస్వామి అంబలం పూజ అత్యంత వైభవంగా జరిగింది. గౌరీ రైతు సంఘం ఆశ్రమ గురుస్వాములు మళ్ల నరసింగరావు, కాండ్రేగుల సీతారాం బాబ్జి పర్యవేక్షణలో అరటి డొప్పలతో ఏర్పాటు చేసిన సెట్టింగ్ విశేషంగా ఆకట్టుకుంది. అందులో అయ్యప్పతో పాటు పలువురు దేవతా మూర్తుల చిత్రపటాలను ఉంచి తొలుత విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పమాల ధరించిన భక్తులు భజనలు చేశారు. ఈ సందర్భంగా వారు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. అంగులూరి రాఘవస్వామి, కడిమిశెట్టి గణేష్ స్వామి, గౌరీ సంఘం అయ్యప్ప ఆలయ గురుస్వామి మద్దాల నారాయణరావు, సూర్యనారాయణశాస్త్రి, పీలా నాని, కాండ్రేగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను కూటమి సర్కారు అమలు చేయాలి

» 'చలో ఆర్డీవో కార్యాలయం' కరపత్రాల ఆవిష్కరణలో సంఘం ప్రతినిధులు డిమాండ్


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు కోన లక్ష్మణ తదితరులు

అనకాపల్లి టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సోమవారం నిర్వహించే 'చలో ఆర్డీవో కార్యాలయం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ భవన నిర్మాణ కార్మికుల సంఘం (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఇక్కడ ఆవిష్కరించి మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ చర్యల వల్ల భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 అడ్డం పెట్టుకుని వెల్ఫేర్ బోర్డు పేరుతో కోట్లాది రూపాయలు వసూలు చేసుకున్న జగన్, సొంత ప్రయోజనాలకు వాడుకున్నారే తప్ప కార్మికులకు ఒక్క రూపాయి కూడా ఆర్థిక సహాయం చేయలేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కూటమి గెలిస్తే ఇసుక పాలసీని మారుస్తామని, అందరికీ ఉచితంగా ఇసుక ఇస్తామని, సంక్షేమ బోర్డును పునః ప్రారంభించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటామని చెప్పారన్నారు. ఆ సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎలమంచిలి బుజ్జి, మద్దాల రాము, యల్లపు శ్రీనివాసరావు, బుదిరెడ్డి రమణ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో రాష్ట్రం ప్రగతి : బుద్ద



తుమ్మపాల, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం సారథ్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనిస్తుందని మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ కూటమి అధికారం చేపట్టిన స్వల్ప కాలంలోనే పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా గుంతలు లేని రహదారుల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనుల కోసం రూ.860 కోట్లు కేటాయించగా, అనకాపల్లి జిల్లాకు తొలి విడతగా రూ.తొమ్మిది కోట్లు నిధులు మంజూరు చేయడం ఆనందదాయకమన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.103 కోట్లతో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేస్తున్నట్లు వివరించారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిందన్నారు. ఎన్నికల హామీలను శతశాతం అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని వినతి

పరవాడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వాడచీపురుపల్లి పశ్చిమ రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 398/15లో ఆక్రమణలకు గురైన 34 సెంట్ల ప్రభుత్వ భూమిని కాపాడాలని అదే గ్రామానికి చెందిన మాసవరపు అప్పారావు కోరారు. ఈ మేరకు పరవాడ తహసీల్దార్ ఎస్‌వీ అంబేద్కర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. గతంలో ఈ స్థలాన్ని ప్రజలు శ్మశానవాటికగా వినియోగించుకునేవారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం సదురు స్థలాన్ని కొందరు ఆక్రమించడం వల్ల శ్మశానవాటికకు స్థలం లేకుండా పోయిందన్నారు.

పరుగు పందెంలో విద్యార్థినుల ప్రతిభ


పతకాలు సాధించిన విద్యార్థినలతో ఉపాధ్యాయులు

పరవాడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించిన అండర్-17 విభాగం పరుగు పందెంలో సింహాద్రి ఎన్టీపీసీకి చెందిన బాలభారతి పబ్లిక్‌స్కూల్ విద్యార్థినులు పతకాలు సాధించారు. తొమ్మిదో తరగతి చదువుతున్న బి.సంధ్యారాణి బంగారు పతకం, కన్నూరు సాయి రాగిణి రజిత పతకం పొందినట్టు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సెల్విన్ జేమ్స్ తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలను ప్రిన్సిపాల్ వసంతదేవి, సిబ్బంది అభినందించారు.

శ్రద్ధగా విద్యనభ్యసించాలి : ఎస్ఐ


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

తుమ్మపాల, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పట్టణ ఎస్ఐ ఈశ్వరరావు అన్నారు. తుమ్మపాల జడ్పీహైస్కూల్‌లో శనివారం ఏర్పాటైన సదస్సులో మాట్లాడారు. తొలుత పాఠశాల పరిసర ప్రాంతాలు, మధ్యాహ్న భోజన పథకం తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెతకంశెట్టి బలరాం, గ్రామ నాయకులు కర్రి బాబి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు ఆసరా డబ్బులు చెల్లించాలి : సీపీఐ

అనకాపల్లి టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యశ్రీ పథకం కింద ఆపరేషన్ చేయించుకున్న రోగులకు ఆగస్టు నెల నుంచి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని సీపీఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి వైఎన్ భద్రం ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆపరేషన్ చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుని కోలుకోవాల్సిన రోగులకు ప్రభుత్వం ఆసరా డబ్బులు చెల్లించలేదని దీంతో వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఆసరా డబ్బులను ఆగస్టు నుంచి నిలుపుదల చేయడంతో ఆయా కుటుంబాలు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే ఆరోగ్యశ్రీ పథకంలో ఆపరేషన్ చేయించుకున్న వారికి చెల్లించాల్సిన ఆసరా డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నేడు ఎర్రవానిపాలెంలో ఆలయం ప్రారంభం

సబ్బవరం, నవంబరు 9 : అనకపల్లి శివారు ఎర్రవానిపాలెంలో ఆదివారం ఉదయం శ్రీకృష్ణ ఆలయం ప్రారంభం కానుంది. ఈ వేడుకకు అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, పెందుర్తి టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జీ, మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవిందసత్యనారాయణ, అన్నంరెడ్డి అదీప్‌రాజ్ హాజరు కానున్నారని నిర్వాహకులు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తల అక్రమ అరెస్టులు ఆపాలి

» ఏఎస్పీ దేవప్రసాద్‌కు 'బూడి' వినతి


ఏఎస్పీకి వినతిపత్రం అందిస్తున్న బూడి ముత్యాలనాయుడు

అనకాపల్లి రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ అరెస్టులను ఆపాలని మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు కోరారు. ఈ మేరకు ఇక్కడి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్పీ దేవప్రసాద్‌ను శనివారం వైసీపీ ముఖ్యనాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బూడి మాట్లాడుతూ వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు చేసి, అరెస్టు చేస్తుండడం తగదన్నారు. మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిని, ఆయన కుటుంబాన్ని ఉద్దేశించి టీడీపీకి అనుబంధంగా ఉన్న సోషల్ మీడియా నిరంతరం దుర్భాషలాడుతూ పరువు నష్టం కలిగించే కంటెంట్ ప్రచారం చేస్తున్నారన్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి వివక్షత లేకపోతే టీడీపీ అనుబంధంగా ఉన్న సోషల్ మీడియా కార్యకర్తలపై కూడా కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఏఎస్పీని కలిసిన వారిలో పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్, రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రాథమిక దశలో గుర్తిస్తే కేన్సర్ నివారణ సాధ్యం'


కేన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ వైద్య సిబ్బంది

పరవాడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కేన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వాడచీపురుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కనకఅప్పారావు అన్నారు. జాతీయ కేన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఏర్పాటు చేసిన ర్యాలీలో మాట్లాడారు. పొగాకు ఉత్పత్తులు వినియోగం, ఆహార అలవాట్లు సక్రమంగా లేకపోవడం వల్ల నోటి, లంగ్, పాంక్రియాస్, పేగు, రొమ్ము, గర్భసంచి, ప్రొస్టేట్, లివర్, బ్రెయిన్, చర్మ, బ్లడ్ క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ఈ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే నివారించవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వి.సత్యనారాయణ, ఎంఎల్‌హెచ్‌పీఎస్‌లు, ఎంఎల్‌హెచ్‌పీఎస్‌లు, ఏఎన్‌ఎంలు, ఎంపీహెచ్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.


సచివాలయం సమీపంలో చెత్తకుప్పలు


పూడికలతో నిండి ఉన్న కాలువ


వారపు సంతలో వదిలేసిన వ్యర్థాలు

మురికికూపంగా డౌనూరు

- కాలువల్లో నీటి నిల్వలు, పూడికలు
- దోమలు విజృంభణతో పొంచిఉన్న వ్యాధుల భయం
- పారిశుధ్యం పట్టించుకోని పంచాయతీ

కొయ్యూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలో డౌనూరు గ్రామంలో వీధులన్నీ కంపుకొడుతున్నాయి. పంచాయతీ పాలక వర్గం, సచివాలయ సిబ్బంది పట్టించుకోకపోవటంతో గ్రామంలో పారిశుధ్యం లోపించి డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు ప్రబలే ప్రమాదం నెలకొనడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నర్సీపట్నం నుంచి చింతపల్లి వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ఈ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. పంచాయతీ నిర్వహించే వారపు సంత ఆశీలు వసూలు ద్వారా సంవత్సరానికి రూ. 60 వేలతోపాటు ఇంటి పన్నులు తదితర ఆదాయ వనరులు ఉన్నాయి. అయినా, గ్రామంలో పారిశుధ్యంపై కనీస చర్యలు లేవు. మురుగు నీటి కాలువల్లో పూడికలు తొలగించడంలేదు. తాగునీటి వనరుల వద్ద వాడుక నిలిచిపోతోంది. ప్రతీ శుక్రవారం నిర్వహించే వారపు సంతలో వదిలేసిన వ్యర్థాలు తొలగించపోవడంతో పరిసరాలు మురికి కూపంలా మారాయి. ఈ పరిస్థితి గత ఏడాది కాలంగా కొనసాగుతుండటంతో వీధుల్లో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. అలాగే, ప్రస్తుతం గ్రామ సచివాలయం చుట్టూ ఉన్న కాలువలోనైనా శుభ్రం చేయించేలా కనీస చర్యలు లేకపోవడంతో పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.వారపు సంత నిర్వహించే పరిసరాలు వ్యర్థాలతో నాచుపట్టి దర్శనమిస్తున్నాయి. దీంతో సుమారు 250 కుటుంబాలు నివశిస్తున్న వెయ్యి మంది పైబడి ఉన్న జనాభాతోపాటు సుమారు 260 మంది ఉన్న ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, ఆస్పత్రికి వచ్చే రోగులకు అంటురోగాల భయం వ్యక్తం చేస్తున్నారు.

స్పందించని అధికారులు

మురుగు నీటి కాలువలలో పూడిక తీయించటం మాట ఎలా ఉన్నా కనీసం దుర్వాసన నియంత్రించేలా బ్లీచింగ్ చల్లించటం, దోమలను నియంత్రించేలా స్ప్రేయింగ్, ఫాగింగ్ తదితర చర్యలపై పంచాయతీ పాలకుల చొరవకొరవడడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీకు వచ్చే నిధులు దుర్వినియోగం చేస్తూ పారిశుధ్య పరిరక్షణ చర్యలు లేవని వాదన బలంగా వినిపిస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు గ్రామంలో పారిశుధ్య పనులపై దృష్టి సారించి నిధులు వ్యయంపై పరిశీలించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నిధులు స్వాహాచేసిన వైసీపీ ప్రజాప్రతినిధులు

- గాలికొండ ఎంపీటీసీ సభ్యుడు


బుజ్జిబాబు

గూడెంకొత్తవీధి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ నిధులు వైసీపీ ప్రజాప్రతినిధులు, అధికారులతో కుమ్మక్కై స్వాహా చేశారని గాలికొండ ఎంపీటీసీ సభ్యుడు బుజ్జిబాబు ఆరోపించారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. 2021 నుంచి 2024 వరకు మండల పరిషత్‌కు మంజూరైన 13,14,15 ఆర్థిక సంఘం, జనరల్ ఫండ్ నిధులు ఎంపీపీ, ఎంపీడీవో లు ఒకటై ఇష్టారాజ్యంగా దోచుకున్నారన్నారు. పనులు చేయకుండానే నిధులు స్వాహా చేశారన్నారు. నిధులు, ఖర్చు వివరాలు సభ్యులకు చెప్పడంలేదన్నారు. ఈమేరకుఈ అక్రమాలపై స్పందనలో జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశామన్నారు. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం పథకం నిధులు కూడా దుర్వినియోగం జరిగాయన్నారు.

వీవోఏల వినతి


దొన్నుదొరకు వినతిపత్రమిస్తున్న వివోఏలు

డుంబ్రిగుడ, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): మూడేళ్లకాలపరిమితి ఉత్తర్వులను ప్రభుత్వం రద్దు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ టీడీపీ అరకు ఇన్‌చార్జి దొన్నుదొరకు వీవోఏలు వినతి పత్రాన్ని అందజేశారు. వెలుగులో వీవోఏలుగా ఉంటూ డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నట్టు వీవోఏల సంఘ మండల అధ్యక్షుడు భాస్కరరావు ఈ సందర్భంగా తెలిపారు. వేతనాలు అందక కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వాల నమోదు


దొన్నుదొరకు వినతిపత్రమిస్తున్న వివోఏలు

చింతపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో 10వేల టీడీపీ సభ్యత్వాల నమోదు చేసినట్టు ఆ పార్టీ మండలాధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు తెలిపారు. శనివారం కొత్తపాలెం పంచాయతీలో పెద్దపాకలు, మూలగొంది, మామిడిపల్లి గ్రామాల్లో నాయకులు ఇంటింటికి వెళ్లి పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం తీసుకునేందుకు ఆదివాసీలు ఆసక్తి చూపుతున్నారన్నారు. గతంలో పోల్చుకుంటూ మండలంలో పార్టీకి ఆదరణ పెరిగిందన్నారు. సభ్యత్వం పొందిన కార్యకర్తలకు రూ. 5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నట్టు చెప్పారు. పార్టీ అభిమానులందరూ సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేంద్ర, సుఖదేవ్, సత్తిబాబు పాల్గొన్నారు.


శ్రావణ్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీడీపీ నాయకులు


అనంతగిరిలో సంబరాలు చేస్తున్న టీడీపీ కార్యకర్త, నాయకులు

నామినేటెడ్ పోస్టుల కేటాయింపులో సమన్యాయం

- శ్రావణ్, దొన్నుదొరల నియామకంపై హర్షం

డుంబ్రిగుడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): గిరిజన కార్పొరేషన్ చైర్మన్‌గా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. మిఠాయిలు పంచారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు, నాయకులు పాడేరులోని శ్రావణ్‌కుమార్ నివాసానికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనపై నమ్మకం ఉంచి జీసీసీ చైర్మన్‌గా నియమించడంపై కృతజ్ఞతలు తెలిపారు. అరకు ఇన్‌చార్జి దొన్నుదొర ఏపీఎస్‌ఆర్టీసీ విజయనగరం జోన్ రీజనల్ బోర్డు చైర్మన్‌గా ప్రభుత్వం నియమించడంపైనా హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో అరకు టీఎన్‌టీయూసీ ప్రధానకార్యదర్శి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి చిన గెన్ను తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరిలో సంబరాలు..

అనంతగిరి: మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ జీసీసీ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేశారు. కార్యవర్గ సభ్యుడు మోస్య జోగులు, పి.జగన్‌బాబు, శ్యామ్, రంజీత్. దయానిధి, ఆనంద్ తదితరుల ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులు టపాసులు కాల్చారు.

చింతపల్లి: రెండో విడత నామినేటెడ్ పదవు కేటాయింపులో కూటమి ప్రభుత్వం సమన్యాయం చేసిందని స్థానిక వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల బేతాళుడు అన్నారు. నామినేటెడ్ పదవుల్లో కిడారి శ్రావణ్ కుమార్‌కి గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్, దొన్నుదొరకు ఆర్టీసీ రీజనల్ బోర్డు చైర్మన్, పీవీజీ కుమార్‌కు కొప్పుల వెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ కేటాయించడంపై వర్తక సంఘం, కూటమి నాయకులు సంబరాలు జరిపారు. స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా బేతాళుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దూనబోయిన రమణ, గాజుల శ్రీను పాల్గొన్నారు.

తేనెటీగల దాడిలో ఆరుగురికి తీవ్ర గాయాలు


సీహెచ్‌సీలో వైద్య సేవలు పొందుతున్న బాధితులు

ముంచంగిపుట్టు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జోలాపుట్టు పంచాయతీ కులబీరు గ్రామ సమీపంలో గిరిజన మహిళలపై శనివారం తేనెటీగలు దాడి చేశాయి. ఈ దాడిలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామ సమీపంలో సుమారు 30 మంది మహిళలు సామలు కోతలు చేస్తుండగా.. ఆకస్మికంగా తేనెటీగలు దాడికి దిగాయి. వీరిలో సోయిత, రుక్మిణి, దొసుద, జోనుమెత్తి, లక్ష్మి, గోరలకు ముఖం, కాళ్లు, చేతులపై తీవ్రంగా తేనెటీగలు కుట్టడంతోవారిని లబ్బూరు సీహెచ్‌సీకి ప్రైవేటు వాహనంలో తరలించారు. బాధితులకు డాక్టర్ ప్రతాప్ వైద్య సేవలు అందించారు. పరిస్థితి ప్రమాదంగా ఉన్న ఐదుగురు మహిళలను మెరుగైన వైద్య సేవల కోసం స్థానిక సీహెచ్‌సీకి తరలించారు. బాధితులను టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కె.జగన్నాథ్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధె, సర్పంచ్ నీలకంఠంలు బాధిత మహిళలను పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు చేరాలి: డీహెచ్‌డబ్ల్యూవో


హెచ్‌డబ్ల్యూవో వినాయకరావుని సన్మానిస్తున్న విద్యార్థులు

చింతపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని గిరిజన సంక్షేమశాఖ పోస్టుమెట్రిక్ వసతి గృహం హెచ్‌డబ్ల్యూవో పసుపులేటి వినాయకరావు ఆకాంక్షించారు. శనివారం డిగ్రీ కళాశాల వసతి గృహాల బాలుర, బాలికలు వేర్వేరుగా వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలకు హాజరైన హెచ్‌డబ్ల్యూవో మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ చదువుతూనే పోటీ పరీక్షలకు సిద్ధపడాలన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయి ఉద్యోగుల్లో సాధించానని కోరారు. అనంతరం విద్యార్థులు హెచ్‌డబ్ల్యూవోలు వినాయకరావు, గసాడి తిరుపతిరావులను సన్మానించారు. ఈకార్యక్రమంలో బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్‌డబ్ల్యూవో నూకరత్నం, ఏడీ శివ కుమార్ పాల్గొన్నారు.

అరకులోయలో ట్రాఫిక్‌జామ్


పట్టణంలో శనివారం సాయంత్రం 6.30 గంటల సమయంలో వాహనాల రద్దీ

అరకులోయ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): అరకులోయ పట్టణంలో శనివారం సాయంత్రం సుమారు అరగంటకు పైగా ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో పట్టణంలో వాహనచోదకులు, దుకాణదారులు తీవ్రంగా ఇబ్బందులపాలయ్యారు. ఆదివారం వివిధ ప్రాంతాల్లో సందర్శన నిమిత్తం రాత్రి బసకు వీలుగా అరకుకు అధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చారు. వీరి వాహనాలతో ట్రాఫిక్‌జామ్‌అయింది. ప్రధానం గాడబుల్‌రోడ్‌లో సెంట్రల్‌డివైడర్ ఏర్పాటుతో ఇరువైపులా ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేయడంతో ఇతరవాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. వీకెండ్స్‌తోపాటు ప్రస్తుతం కార్తీకమాసం, మరోవైపు సినిమా యూనిట్స్ షూటింగ్ నిమిత్తం స్థానికంగా ఉన్నరిసార్సుల్లో అధిక సంఖ్యలో బస చేస్తున్నారు. వారి వాహనాలతో పట్టణం మరింత ట్రాఫిక్ సమస్య నెలకొంది. హీరో వెంకటేష్ షూటింగ్ అరకులోయ పరిసరాల్లోనే జరుగుతుంది. రెండుమూడు రిసార్టులలో ఈ షూటింగ్ యూనిట్ బృందం బసచేసింది. అలాగే, నాలుగురోడ్ల జంక్షన్ నుంచి ఆర్‌టీసీ కాంప్లెక్స్‌కు వెళ్లే రహదారి ట్రాఫిక్‌మయమవుతోంది. కాంప్లెక్సుకు ఆర్‌టీసీ బస్సుల రాకపోకలు, కాఫీహౌస్, మయూరి హిల్, గోస్తనీ రిసార్టులకు వచ్చే వారితో ఈ రహదారి వాహనాలతో రద్దీ నెలకొంటోంది. ఈ నేపథ్యంలో పోలీసులు, ఆర్‌టీసీ అధికారులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు.

బొర్రాలో పార్కింగ్ సమస్య


గుహల ముఖద్వారం ఎదుట వాహనాలు

అనంతగిరి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి):మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన బొర్రాగుహలు వద్ద పార్కింగ్ సమస్య నెలకొంది. శనివారం పర్యాటకులు పెద్ద ఎత్తున తరలిరావడంతో బొర్రాగుహలు ముఖద్వార ప్రాంగణం ద్విచక్ర వాహనాలతో నిండిపోయి, ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గుహలను తిలకించేందుకు వచ్చే పర్యాటకులు టిక్కెట్లు తీసుకునేందుకు స్థలం లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అధికారులు స్పందించి, ద్విచక్ర వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ సమస్య లేకుండా స్థలాన్ని కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

గిరిజన చట్టాలపై అవగాహన ఉండాలి

- ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం
- జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులు ప్రారంభం

అరకులోయ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ బద్ధంగా గిరిజనులకు కల్పించిన చట్టాలు-హక్కులపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు. స్థానిక టీటీడీ కళ్యాణమండపంలో గిరిజన విద్యార్థి సంఘం, ఏపీ జేఏసీ అల్లూరి జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో రెండురోజులపాటు జరగనున్నజిల్లాస్థాయి సామాజిక శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మత్స్యలింగం, టీడీపీ అరకు అసెంబ్లీ ఇన్‌చార్జి దొన్నుదొర, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు, ఏపీ జేఏసీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు రామారావుదొర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రిజర్వేషన్ల ద్వారా లభించిన హక్కు ద్వారా అసెంబ్లీ, పార్లమెంట్‌ల్లో గిరిజనుల వాణి వినిపించేందుకు వీలవుతుందన్నారు. ఈ మేరకు అసెంబ్లీ, ఎంపీ ఎస్టీ స్థానాలుగా కేటాయింపులు జరుగుతున్నాయన్నారు. గిరిజన ప్రాంతాలను 5వ షెడ్యూల్లో చేర్పించి అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు రాజ్యాంగంలోనే పలు రక్షణ చట్టాలు-హక్కులు కల్పించినట్టు పేర్కొన్నారు. భూబదలాయింపు చట్టం వల్ల గిరిజన ప్రాంతంలో గిరిజనులకే భూమిపై సర్వహక్కులు ఉన్నాయన్నారు. ఇది సక్రమంగా అమలుకు కృషి చేయాలన్నారు. జీవో 3 రద్దుతో శత శాతం ఉద్యోగ అవకాశాలు గిరిజనులకు చెందకుండా పోయాయన్నారు. ఈ జీవో పునరుద్ధరించేలా పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజా సంఘాలు సమష్టిగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలన్నారు. దొన్నుదొర మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. ఎన్నికలు సమయంలోనే రాజకీయాలు తప్పా మిగిలిన సమయంలో హక్కులు సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తామ అధికార పార్టీలో ఉన్నందున జీవో3 కి చట్టబద్ధత వచ్చేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజారావు మాట్లాడుతూ చట్టాలు-హక్కులు రాజ్యాంగబద్ధంగా కల్పించడంతోనే తామంతా గిరిజనులు ఎంతో కొంత బాగా ఉన్నారన్నారు. ఏపీ జేఏసీ అధ్యక్షుడు రామారావు దొన మాట్లాడుతూ యువకులు,నిరుద్యోగులు,విద్యావంతులు,మహిళలు అన్ని వర్గాలు, గిరిజనాభివృద్ధికి రక్షణ కవచంగా చట్టాలు-హక్కులు ఉన్నాయన్నారు. వీటిపై అవగాహన కల్పించేందుకు ఈ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ అరకు మండల కన్వీనర్ గోపాల్, కో-కన్వీనర్లు మహదేవ్, ఆనంద్, కామేశ్, బుద్ధు, గిరిజన విద్యార్థి సంఘం నేతలు, కళాశాలలకు చెందిన విద్యార్థి సంఘ నేతలు, వివిధ మండలాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని సత్తా చాటిన పెదలబుడు పంచాయితీ గరడగుడకు చెందిన గిరిజన యువకుడు మారథాన్ బుద్ధును అతిథులు సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు.


హెచ్‌డబ్ల్యూవో వినాయకరావుని సన్మానిస్తున్న విద్యార్థులు

ఘనంగా గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు


పసుపు, కుంకుమలతో సారె తీసుకువెళ్తున్న గౌరీ సేవా సంఘం భక్తులు

పాడేరురూరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): గౌరీ పరమేశ్వరుల మహోత్సవాల్లో భాగంగా గౌరీ సేవా సంఘం భక్తులు శనివారం పసుపు, కుంకుమలతో సారె ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. గౌరీ పరమేశ్వరుల మండపంలోని అమ్మవారికి సారెను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహించే గౌరీ పరమేశ్వరుల మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 20న భారీగా సారె ఊరేగింపు, 25న పసుపు కుంకుమల పంపిణీ కార్యక్రమం, 27న భారీ అన్న సమారాధన, 30న అమ్మవారి అనుపోత్సవాన్ని నిర్వహించనున్నామని గౌరీ సేవా సంఘం ప్రధాన సభ్యులు కొణతాల సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఎం.పరమేశ్వరరావు, కె.వెంకటరావు, డి. బుజ్జి, వై.మోహన్, ఎస్.మధు, సాయి, కొండబాబు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

త్వరలో వినియోగంలోకి సంపద తయారీ కేంద్రం


రింతాడ పంచాయతీలో సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్

గూడెంకొత్తవీధి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రింతాడ పంచాయతీ పరిధిలోనున్న సంపద కేంద్రం వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సర్పంచి బొబ్బిలి లక్ష్మి తెలిపారు. శనివారం కార్యదర్శి అరుణ్ కుమార్, వార్డు సభ్యులతో కలిసి సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గత కొంత కాలంగా సంపద కేంద్రం నిరుపయోగంగా ఉన్నదన్నారు. పంచాయతీ సమావేశంలో సంపద కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకొనిరావాలని తీర్మానం చేశామని, ఈమేరకు మరో పది రోజుల్లో కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉష పాల్గొన్నారు.

జడ్పీ చైర్‌పర్సన్ చొరవతో కోసంగూడకు విద్యుత్ వెలుగులు


గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

ముంచంగిపుట్టు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): విశాఖ ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర చొరవతో మండలంలోని మారుమూల బంగారుమెట్ట పంచాయతీ కోసంగూడ గ్రామానికి విద్యుత్ వెలుగులు వచ్చాయి. విద్యుత్ సమస్యపై గతేడాది చైర్‌పర్సన్‌కు గ్రామస్తులు వినతి పత్రమిచ్చారు. దీంతో స్పందించిన ఆమె ట్రాన్స్‌కో సీఎండీతో మాట్లాడి ఆ గ్రామానికి విద్యుత్ సౌకర్యం వచ్చే విధంగా చేశారు. ఈనేపథ్యంలో గ్రామస్థులు జడ్పీ చైర్‌పర్సన్‌ను తమ గ్రామానికి ఆహ్వానించారు. శనివారం ఆమె కొంత దూరం వాహనంలో ప్రయాణించి సుమారు రెండు కిలోమీటర్లు కాలినడకన ఆ గ్రామానికి చేరుకున్నారు. గిరిజనులు జడ్పీ చైర్‌పర్సన్‌కు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామస్థులతో మాట్లాడి ఆమె ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు నిర్మించాలని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం జడ్పీ నిధులు వెచ్చిస్తున్నట్టు తెలిపారు. దశలవారీగా అన్ని గ్రామాలకు తాగునీరు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మాణం పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్న, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, వైసీపీ యుజవన విభాగం జిల్లా అధ్యక్షుడు జేవీవీఎస్ మూర్తి, నాయకులు పద్మారావు, గణేశ్వరరావు, మోహన్‌రావు, జగన్నాథం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు జట్లు ఎంపిక


రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన జట్లు

కొత్తూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలం కొత్తూరులోని ఏఎంఏఎల్ కళాశాలలో శనివారం రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు జట్లను ఎంపిక చేశారు. విశాఖ ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రాంతాల నుంచి బాల, బాలికలు హాజరుకాగా, వేర్వేరుగా ఎంపిక చేసినట్టు కళాశాల వ్యాయామ అధ్యాపకుడు కేవీఎస్ నాయుడు తెలిపారు. ఈనెల 16 నుంచి మూడు రోజుల పాటు చిత్తూరు జిల్లాలో జరగనున్న 19 ఏళ్లలోపు బాలబాలిక పోటీల్లో వీరు పాల్గొననున్నారని వివరించారు. ఎంపికైన వారిని కళాశాల అధ్యక్ష, కరస్పాండెంట్లు కేఎస్ఎన్ మంగరాజు, దాడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయబాబు, వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్‌కుమార్ తదితరులు అభినందించారు.

బాలుర జట్టుకు ఎంపికైన వారు

కె.రామచరణ్, పి.జయవర్ధన్, ఎల్‌పీఎస్ఎస్ నాయుడు. ఆర్.దీపక్‌సాయి, ఆర్.ఓం ప్రకాష్, జి.హరీష్, ఎంపీఎం గణేష్, ఎస్ఎన్‌వీకే రాజ్, పి.జానకిరామ్, వి.అనిల్‌కుమార్, జి.హర్ష, పి.కిశోర్, ఎల్.రమణమూర్తి, బి.గౌతమ్, పీఆర్ దేవ్, జి.మోహన్‌కుమార్.

బాలిక జట్టుకు ఎంపికైన వారు

సీహెచ్.దివ్య, ఎం.హేమనందిని, వై.తులసీ, పి.భాను, పి.ధనలక్ష్మి, పి.జయలక్ష్మి, కె.సాత్విక, పి.వెంకటలక్ష్మి, ఎస్‌కే మహేశ్వరి, జి.నాగమణి, ఎస్‌కే చిన్నారి, ఎస్.ఝాన్సీ ఎస్.జయశ్రీ, వి.వెంకటలక్ష్మి, యు.మాధవి.

త్రుటిలో తప్పిన ప్రమాదం


పడవను తాడుతో ఒడ్డుకు లాగుతున్న గిరిజనులు

ముంచంగిపుట్టు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుజనకోట పంచాయతీ కుమ్మరిపుట్టు సమీపంలోని మత్స్యగెడ్డపై శనివారం నాటుపడవ ప్రమాదం త్రుటిలో తప్పింది. తాడు సహాయంతో నాటుపడవపై గెడ్డ దాటు తున్న సమయంలో ఆ తాడు తెగిపో యిం ది. మండల కేంద్రంలో జరిగే వారపు సంతకు వచ్చి తిరుగు ప్రయాణమ్మైనసమయంలో ఈ సంఘటన జరిగింది. దీంతో పడవను నడిపే వ్యక్త లు చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. పడవలో ఉన్న 8 మంది క్షేమంగా ఒడ్డుకు చేరవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. తాళ్ల సాయంతో పడవను ఒడ్డుకు లాగారు. గెడ్డ దాటేందుకు ఫైబర్ బోట్లు మంజూరు చేయాలని, గెడ్డపై వం తెన నిర్మించాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు వినతులు అందించినా ఫలితం కానరావడంలేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదమని తెలిసినా నాటు పడవపై గెడ్డ దాటుతున్నామని వారు వాపోయారు.

పొగ రాని పొయ్యిలు పంపిణీ

పెదబయలు, నవంబర్ 9 (ఆంధ్రజ్యోతి): కాలుష్యాన్ని నివారణకు పొగ రాని పొయ్యిలు ఎంతో దోహదపడతాయని క్రాప్ జోన్ అగ్రో ఫారెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పెదబయలు మండల కో ఆర్డినేటర్ చెండా ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ మేరకు శనివారం సీతగుంట పంచాయతీలోని పలు గ్రామాల్లో సర్పంచ్ పలాసి మాధవరావు గిరిజనులకు పొగ రాని పొయ్యిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ వెంకట్, గ్రామస్థులు పాల్గొన్నారు.



పీవీజీ కుమార్‌కు స్వీట్లు తినిపిస్తున్న టీడీపీ కార్యకర్తలు

రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా పీవీజీ కుమార్ నియామకంపై హర్షం

దేవరాపల్లి/కె.కోటపాడు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా టీడీపీ నేత పీవీజీ కుమార్ నియామకంపై నాయకులు, కార్యకర్తలు, హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారంకు కుమార్‌కు స్వీట్లు తినిపించి అభినందించారు. కుమార్‌కు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ కడిం నాగేశ్వరరావు, తమడాన ప్రసాద్, కొండబాబు, శ్రీరామమూర్తి, గణపతి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కె.కోటపాడు మండలంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

నర్సీపట్నం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఏరియా ఆస్పత్రిలోని గర్భిణులకు శనివారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి చేతుల మీదుగా ఈ కార్యక్రమం చేపట్టారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఆరోగ్య రీత్యా గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ లక్ష్మణరావు, సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు రామచంద్రరావు, రామకృష్ణ, సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గర్భిణికి పౌష్టికాహారం అందిస్తున్న పద్మావతి

జూనియర్ అటవీ అధికారుల సంఘం నూతన కార్యవర్గం



జూనియర్ అటవీ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

నర్సీపట్నం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): జూనియర్ అటవీ అధికారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో సంఘం అధ్యక్షుడిగా ఎం.సింహాచలం, ఉపాధ్యక్షుడిగా కె.లక్ష్మణ్‌కిరణ్, కార్యదర్శిగా ఆర్.లక్ష్మణ్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్.సన్యాసిరావు, సంయుక్త కార్యదర్శిగా కె. సంధ్యారాణి, కోశాధికారిగా డి.గోపి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్కిల్ రిప్రజంటేటివ్ ఆర్.వినోద్‌కుమార్, జోనల్ సెక్రటరీ కె.శివప్రసాద్ పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. ఈ కార్యక్రయంలో డివిజన్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

చురుగ్గా టీడీపీ సభ్యత్వ నమోదు



చింతలూరు గదబూరులో టీడీపీ సభ్యత్వం చేయిస్తున్న నాయకులు

మాడుగుల రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతలూరు గదబూరు గ్రామంలో శనివారం క్లస్టర్ మండల ఇన్‌చార్జి బీశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చురుగ్గా చేపట్టారు. మొత్తం 70 మందికి సభ్యత్వం నమోదు చేశారు. ఈ సందర్భంగా కూటమి అభివృద్ధి పనులు, సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగరాజు, వరహాలనాయుడు, సంజీవ్, నాగరాజు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

గొలుగొండ/కృష్ణాదేవిపేట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండుపాల గ్రామంలో శనివారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్ కె.వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఐదు రకాల బ్రహ్మాస్త్రం కసాయాన్ని తయారు చేసి చూపించారు. ఈ కషాయం వరిలో పచ్చపురుగు, కూరగాయల్లో పెద్ద పురుగు నివారణకు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నబ్బాయి, రైతులు పాల్గొన్నారు.



కషాయాల తయారీపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు జట్లు ఎంపిక

- ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రాంతాల నుంచి బాల, బాలికలు హాజరు
- 16 నుంచి మూడు రోజుల పాటు చిత్తూరు జిల్లాలో నిర్వహణ



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన జట్లు

కొత్తూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలం కొత్తూరులోని ఏఎంఏఎల్ కళాశాలలో శనివారం రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు జట్లను ఎంపిక చేశారు. విశాఖ ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రాంతాల నుంచి బాల, బాలికలు హాజరుకాగా, వేర్వేరుగా ఎంపిక చేసినట్టు కళాశాల వ్యాయామ అధ్యాపకుడు కేవీఎస్ నాయుడు తెలిపారు. ఈనెల 16 నుంచి మూడు రోజుల పాటు చిత్తూరు జిల్లాలో జరగనున్న 19 ఏళ్లలోపు బాలబాలిక పోటీల్లో వీరు పాల్గొననున్నారని వివరించారు. ఎంపికైన వారిని కళాశాల అధ్యక్ష, కరస్పాండెంట్లు కేఎస్ఎన్ మంగరాజు, దాడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయబాబు, వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్ కుమార్ తదితరులు అభినందించారు.

బాలుర జట్టుకు ఎంపికైన వారు..

కె.రామచరణ్, పి.జయవర్ధన్, ఎల్‌పీఎస్ఎస్ నాయుడు, ఆర్.దీపక్‌సాయి, ఆర్.ఓం ప్రకాష్, జి.హరీష్, ఎంపీఎం గణేష్, ఎస్ఎన్‌వీకే రాజ్, పి.జానకిరామ్, వి.అనిల్‌కుమార్, జి.హర్ష, పి.కిశోర్, ఎల్.రమణమూర్తి, బి.గౌతమ్, పీఆర్ దేవ్, జి.మోహన్‌కుమార్.

బాలిక జట్టుకు ఎంపికైన వారు..

సీహెచ్.దివ్య, ఎం.హేమనందిని, వై.తులసీ, పి.భాను, పి.ధనలక్ష్మి, పి.జయలక్ష్మి, కె.సాత్విక, పి.వెంకటలక్ష్మి, ఎస్‌కే మహేశ్వరి, జి.నాగమణి, ఎస్‌కే చిన్నారి, ఎస్.ఝాన్సీ, ఎస్.జయశ్రీ, వి.వెంకటలక్ష్మి, యు.మాధవి.

వాడపాడులో ట్రాఫిక్ సమస్య

- ఇరుకు మార్గంలోనే భారీ వాహనాల రాకపోకలు
- అనుమతి లేదంటున్న అధికారులు.. పట్టని వాహనదారులు
- పలు గ్రామాల ప్రజలు, వాహన చోదకులు పడరాని పాట్లు

మాడుగుల రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఘాట్ రోడ్డు జంక్షన్ నుంచి కింతలి వెళ్లే మార్గంలో వాడపాడు వద్ద ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. ఈ రహదారిలో వాడపాడు వద్ద సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు. దీన్ని ఓ వైపు మాత్రమే సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతుండగా, మరోవైపు నిర్మించాల్సి



వాడపాడు వద్ద ఇరుకు మార్గంలోనే ఇరువైపులా భారీ వాహనాల రాకపోకలు

ఉంది. ఈ నేపథ్యంలో సీసీ రోడ్డుపై ఎండుగడ్డి, చిన్నపాటి గట్టులు కట్టి నీటితో తడుపుతున్నారు. ఇంకా మిగిలిన భాగంలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెద్ద పెద్ద ట్రాలీలు వస్తుండడంతో ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. గ్రానైట్ క్వారీలకు చెందిన పొడుగాటి ట్రాలీలు రావడంతో ఎదురుగా వచ్చే వాహనాలు తప్పించుకుని వెళ్లేందుకు ఇబ్బందులు నెలకొంటున్నాయి. అక్కడికక్కడ వాహనాలు మళ్లించేందుకు అవకాశం లేక వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వాడపాడు మార్గంలో చాలా గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల ప్రజలు ఈ రహదారి మీదుగా ఘాట్ రోడ్డు జంక్షన్‌తో పాటు మాడుగులకు వస్తుంటారు. ఇదిలా ఉండగా ఇక్కడ సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతున్నదని, భారీ వాహనాలకు అనుమతి లేదని ఆర్అండ్‌బీ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నా పట్టించుకోకుండా ఖాళీ ట్రాలీలు గ్రానైట్ క్వారీలకు చేరుకుంటున్నాయి. ఇక్కడ తలెత్తే సమస్యలపై ఆర్అండ్‌బీ అధికారులుగాని, రోడ్డు పనులు చేసే సంబంధిత కాంట్రాక్టర్ తాలుకా సిబ్బందిగాని పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు, వాహన చోదకులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా భారీ వాహనాలు రాకపోకలు కొనసాగించకుండా అడ్డుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఘాట్ రోడ్డు జంక్షన్ నుంచి కింతలి రోడ్డులో వాడపాడు వద్ద స్తంభించిన వాహనాలు

మాడుగుల కేంద్రంలో సమస్య జటిలం

మాడుగుల: మండల కేంద్రాన్ని ట్రాఫిక్ సమస్య వదలడం లేదు. సరికదా రోజురోజుకూ జటిలమవుతోంది. ప్రధానంగా వారపు సంతలు జరిగే సోమ, గురువారాల్లో ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించుకునే పరిస్థితి ఉండడం లేదు. దీంతో ప్రయాణికులు, రైతులు, వినియోగదారులు, వాహన చోదకులు నానా అవస్థలు పడుతున్నారు. బస్టాండ్ ఆవరణతో పాటు ఎం.కోడూరు మార్గంలో రోడ్లపైనే సంతకు వచ్చిన వ్యాపారులు దుకాణాలు ఏర్పాటుచేసి లావాదేవీలు చేస్తుండడంతో, అటుగా రాకపోకలు సాగించే వాహనాలు స్తంభించిపోతున్నాయి. లాగే జూనియర్ కళాశాల, మండల పరిషత్ కార్యాలయంతో పాటు మాడుగుల కోర్టుకు వెళ్లే దారిలో గిరిజన ప్రాంతాల నుంచి తీసుకొని వచ్చే ఫలసాయాలను రోడ్లపైనే పెట్టడంతో అటుగా రాకపోకలు సాగించే వారు నానా తిప్పలు పడుతున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ పంచాయతీ అధికారులు, పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వాహన చోదకులు, ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, పోలీసులు స్పందించి టాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



మాడుగుల బస్టాండ్ ఆవరణలో అస్తవ్యస్తంగా ఉన్న వాహనాలు

నాతవరం వసతిగృహం వ్యవహారాలపై విచారణ

- సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రాజేశ్వరి

నాతవరం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): నాతవరం బాలికల వసతిగృహంపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలు తెలుసుకుంటామని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు (డీడీ) బి.రాజేశ్వరి తెలిపారు. శనివారం ఈ వసతిగృహాన్ని సందర్శించారు. అప్పటికే అక్కడ బాలికల సమస్యలను తెలుసుకుంటున్న టీడీపీ నేత కరక సత్యనారాయణ తదితరులతో ఆమె మాట్లాడారు. రెండు రోజులుగా వసతిగృహం బాలికలను కొందరు ఆకతాయిలు వేధిస్తున్నారని, రాత్రి వేళల్లో భయపెడుతున్నారని సమాచారం రావడంతో శుక్రవారం రాత్రి పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. ఈ వసతి గృహం నుంచి హైస్కూల్‌కు తమ పిల్లలు వెళ్లాలంటే కిలోమీటరుకుపైగా నడవాలని, వసతి గృహం ఊరికి శివారున ఉండడంతో ఆకతాయిల వేధింపులు ఎక్కువయ్యాయని కొందరు బాలికల తల్లిదండ్రులు డీడీకి తెలిపారు గతంలో ఈ వసతిగృహంలో ఇద్దరు బాలికలు అదృశ్యమైన సంఘటనలో అప్పటి మేట్రిన్, వాచ్‌మేన్ సస్పెండ్ అయ్యారని వారు గుర్తు చేశారు. హైస్కూల్‌కు దగ్గరగా ఎస్సీ బాలుర వసతి గృహంలోకి బాలికల వసతి గృహాన్ని మార్చాలని, బాలురును నాతవరం బాలికల వసతి గృహానికి తరలించాలని, అప్పుడే బాలికలకు ఇబ్బందులు తప్పుతాయని తల్లిదండ్రులు సూచించారు. దీంతో తహసీల్దార్ ఎ.వేణగోపాల్‌తో కలిసి నాతవరం ఎస్సీ బాలుర వసతిగృహాన్ని డీడీ రాజేశ్వరి సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అలాగే జడ్పీటీసీ మాజీ సభ్యుడు కరక సత్యనారాయణ, టీడీపీ నాయకులు నందిపల్లి వెంకటరమణ, ఎన్.విజయ్‌కుమార్, పారుపల్లి కొండబాబు, బంగారు సూరిబాబు, శెట్టి లోవ, శెట్టి నానాజీ తదితరులు వసతిగృహంలోని సమస్యలను డీడీకి వివరించారు.



డీడీ రాజేశ్వరికి సమస్యలు వివరిస్తున్న టీడీపీ నాయకులు

గ్రామసభల్లో ఫిర్యాదులను పరిష్కరించాలి

మాకవరపాలెం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): భూ రీ సర్వే పూర్తిచేసిన గ్రామాల్లో నిర్వహించిన సభల్లో వచ్చిన ఫిర్యాదులన్నీ పరిష్కరించాలని తహసీల్దార్ ఎల్.రామారావు సూచించారు. శుక్రవారం రెవెన్యూ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లడుతూ రెవెన్యూ గ్రామ సభల్లో 770 దరఖాస్తులు వచ్చాయని, వీటిని పరిశీలించిన వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. అలాగే రెవెన్యూ సేవలపై ప్రజల్లో విశ్వాసం పెంచాలన్నారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సోమశేఖర్, ఆర్ఐలు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

కేజేపురం పశు వైద్యశాలలో అగ్ని ప్రమాదం

మాడుగుల రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కేజే.పురం ప్రభుత్వ పశు వైద్యశాలలో శనివారం అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదంలో చెక్క బల్ల, కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు నిల్వ చేసే కంటైనర్ కాలిపోయాయి. వైద్యులు మణి, లక్ష్మణ్ అప్రమత్తమై మంటలు వ్యాపించకుండా అదుపు చేయడంతో రికార్డులకు, మందులకు నష్టం జరగలేదు. విద్యుత్ షార్టుసర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి ఉండవచ్చని చెప్పారు.

కొత్తకోటలో భారీ అన్నసమారాధన

రావికమతం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తకోట వెంకటేశ్వర భజన బృందం శనివారం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. టీడీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వెంకటేశ్వర భజన బృందం ఏటా ఇక్కడ ఏర్పాటు చేసే ఆధ్యాత్మిక కార్యక్రమం ఎంతో మందిలో భక్తిభావం పెంచుతున్నదని చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో అందరినీ భాగస్వాములను చేయడం అభినందనీయమన్నారు. ఈ బృందానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని నీలవేణి హామీ ఇచ్చారు.

ఓటరు నమోదు శిబిరాలను వినియోగించుకోండి

రోలుగుంట, నవంబర 9 (ఆంధ్రజ్యోతి): ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నాగమ్మ కోరారు. మండలంలోని నిండుగొండ, రోలుగుంట, కొవ్వూరు గ్రామాల్లో శనివారం పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటరు జాబితాలను పరిశీలించారు. బీఎల్వోల వద్ద రిజిస్టర్లను తనిఖీ చేసి ఓటరు నమోదు, మార్పులు చేర్పుల వివరాలపై ఆరా తీశారు. ఈ శిబిరాలపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని బీఎల్వోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామమూర్తి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

పప్పుశెట్టిపాలెం రంగురాళ్ల క్వారీ పరిశీలన



పప్పుశెట్టిపాలెం రంగురాళ్ల క్వారీని పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎస్ఐ

గొలుగొండ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పప్పుశెట్టిపాలెం రంగురాళ్ల క్వారీని తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ రామారావు శనివారం రాత్రి పరిశీలించారు. ప్రభుత్వ భూమిలో ఐదేళ్ల క్రితం రంగురాళ్ల క్వారీని కొంత మంది గుర్తించి తవ్వకాలు జరిపారు. దీనిపై నర్సీపట్నం ఆర్డీవోకు ఫోన్ ద్వారా సమాచారం అందింది. ఈ మేరకు తహసీల్దార్, పోలీసులను క్వారీకి వెళ్లి పరిశీలించాలని ఆర్డీవో ఆదేశించారు. దీంతో శనివారం రాత్రి వారు క్వారీని పరిశీలించారు. క్వారీ ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో ఉందని, తవ్వకాలు జరిపినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివారసారవు హెచ్చరించారు.

పల్లెల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి: సీఐ

చోడవరం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు సీఐ బి.అప్పలరాజు తెలిపారు. రాయపురాజుపేట పంచాయతీలో శనివారం సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణ చర్యల్లో భాగంగా అన్ని పంచాయతీల్లోని ప్రధాన కూడళ్లలో స్థానికుల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. మండలంలోనే తొలిసారి రాయపురాజుపేట పంచాయతీ ప్రజలు ఆరు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకువచ్చారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రామనాయుడుతో పాటు టీడీపీ మండల అధ్యక్షుడు నాగగంగాధర్ పాల్గొన్నారు.

న్యాయ సేవలు ప్రజలకు చేరువ చేస్తాం

మాడుగుల రూరల్ , నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందిపడే ప్రజలకు ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని చోడవరం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీనాధు ప్రసాదరావు అన్నారు. చింతలూరుగదబూరులో శనివారం చట్టాలపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడానికి ఈ చట్టం ద్వారా అవకాశం కలిగిందని చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రసాదరావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయవాది ప్రసాదరావు

గంజాయితో ముగ్గురు యువకుల అరెస్టు

గొలుగొండ/కృష్ణాదేవిపేట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): గంజాయితో ముగ్గురు యువకులను అరెస్టు చేసినట్టు ఎస్ఐ పి.రామారావు తెలిపారు. శనివారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ పాతమల్లంపేట రోడ్డులో సిబ్బందితో తనిఖీ చేస్తుండగా నడిచివస్తున్న విజయవాడకు చెందిన పూసల అరవింద్, బండిగట్ల కృపారాజు, పార్వతీపురం జిల్లా వీరఘట్టం గ్రామానికి చెందిన పి.మురళీకృష్ణల బ్యాగులు తనిఖీ చేయగా కిలోన్నర గంజాయి లభించిందన్నారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

'హైడ్రో పవర్‌ప్లాంట్‌కు అనుమతులు ఇస్తే ప్రతిఘటిద్దాం'

దేవరాపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): హైడ్రో పవర్ ప్లాంటుకు అనుమతులు ఇస్తే ప్రతిఘటించడానికి సిద్ధంగా ఉండాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పిలుపునిచ్చారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవర్‌ప్లాంటుకు అనుమతులు ఇస్తే గిరిజనులు, రైతులు అడ్డుకోవాలన్నారు. రైవాడను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, గిరిజనుల పంటలకు కోల్డ్ స్టోరేజీ ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు డి.వెంకన్న, బీటీ.దొర తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టులు ఆపాలి

ఏఎస్పీకి 'బూడి' వినతి

అనకాపల్లి రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ అరెస్టులను ఆపాలని మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు కోరారు. ఈ మేరకు ఇక్కడి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్పీ దేవప్రసాద్‌ను శనివారం వైసీపీ ముఖ్యనాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బూడి మాట్లాడుతూ వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు చేసి, అరెస్టు చేస్తుండడం తగదన్నారు. మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిని, ఆయన కుటుంబాన్ని ఉద్దేశించి టీడీపీకి అనుబంధంగా ఉన్న సోషల్ మీడియా నిరంతరం దుర్భాషలాడుతూ పరువు నష్టం కలిగించే కంటెంట్ ప్రచారం చేస్తున్నారన్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి వివక్షత లేకపోతే టీడీపీ అనుబంధంగా ఉన్న సోషల్ మీడియా కార్యకర్తలపై కూడా కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఏఎస్పీని కలిసిన వారిలో పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్, రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్ ఉన్నారు.



ఏఎస్పీకి వినతిపత్రం అందిస్తున్న బూడి ముత్యాలనాయుడు

నేడు రాయపురాజుపేట భూలోకమాంబ జాతర



చోడవరం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాయపురాజుపేట పంచాయతీలో ఆదివారం భూలోకమాంబ జాతరకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్టు టీడీపీ మండల అధ్యక్షుడు బొడ్డేడ నాగగంగాధర్ తెలిపారు. అమ్మవారి జాతర సందర్భంగా జిల్లా స్థాయి పోటీలతో పాటు రేలారే రేలా వంటి మెగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. జాతర సందర్భంగా అమ్మవారి ఊరేగింపు విజయవంతం చేయాలని గంగాధర్ విజ్ఞప్తి చేశారు.

హత్యాయత్నం చేస్తే పెట్టీ కేసు పెట్టడం అన్యాయం

మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేశ్

నర్సీపట్నం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావును ఓ రౌడీషీటర్ కత్తితో దాడి చేస్తే పోలీసులు పెట్టీ కేసు నమోదు చేయడం అన్యాయమని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర గణేశ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులకు వీడియో సందేశం పంపించారు. బైక్ వెళ్తున్న శ్రీనివాసరావును పప్పల అప్పలనాయుడు అనే రౌడీషీటర్ ఉద్దేశపూర్వంగా దాడి చేసి చంపాలని చూశాడని ఆరోపించారు. శ్రీను చెయ్యి అడ్డు పెట్టకోవడంతో చేతికి, అడ్డుకోబోయిన రాజు తలపై గాయాలయ్యాయని తెలిపారు. దీనిపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేయకుండా పెట్టీ కేసు పెట్టి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు.

11న ఉచిత నేత్ర పరీక్షలు

దేవరాపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 11న ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఆప్తాలమిక్ అధికారి భవాని తెలిపారు. కంటికి సంబంధించిన అన్ని పరీక్షలు చేసి, అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తామని చెప్పారు. అలాగే అవసరమైన వారికి కంటి కంటి ఆపరేషన్లు కూడా చేయనున్నట్టు ఆమె తెలిపారు.

ఉచిత సిలిండర్‌కు ఈకేవైసీ చేయించుకోండి

రోలుగుంట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తున్న గ్యాస్ సిలిండర్‌కు ఈకేవైసీ చేయించుకోవాలని తహసీల్దార్ నాగమ్మ సూచించారు. శనివారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఈకేవైసీ ప్రక్రియ ఉచితంగానే చేపడుతున్నట్టు చెప్పారు. గ్యాస్ సిలిండర్ ఇంటికి తీసుకువచ్చే బాయ్ వద్ద ఈ కేవైసీ ప్రక్రియ నమోదు చేసుకోవచ్చన్నారు. లబ్ధిదారులు సమీప గ్యాస్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. ఈకేవైసీకి ఎవరైనా డబ్బులు వసూళ్లు చేస్తే తమకు ఫిర్యాదు చేయాలని, వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

సమాచార సేకరణతోనే గ్రామాభివృద్ధికి అవకాశం

చీడికాడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సమాచార సేకరణతోనే గ్రామాభివృద్ధికి అవకాశం ఉంటుందని వ్యవసాయ కళాశాల విద్యార్థినులు తెలిపారు. ఖండివరం గ్రామంలో శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లకు చెందిన వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామంలో శనివారం సాయంత్రం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 1965-2023లో గ్రామంలో సేకరిస్తున్న విషయాలను అడిగి తెలుసుకుని, దాని ద్వారా ఏ విధంగా అభివృద్ధి జరుగుతుందనేది పటం ద్వారా చూపించారు. కార్యక్రమంలో విద్యార్థినులు వి.శ్రావణి, ఎస్.తేజశ్వని, బీపీ.వరలక్ష్మి, ఎంపీ.శ్రవంతి, పాల్గొన్నారు.

చీడికాడలో స్వచ్ఛత హీ సేవ

చీడికాడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. శివాలయం పక్కన తుప్పలు, చెత్తను పంచాయతీ సిబ్బంది తొలగించి పరిశుభ్రం చేశారు. ప్రతీ రోజు ఇంటింటికీ పంచాయతీ కార్మికులు వస్తున్నా రని, తడిపొడి చెత్తలను వేర్వేరుగా ఇచ్చి గ్రామ పరిశుభ్రతకు సహకరించాలని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎ.సన్యాసిరావు కోరారు. అలాగే ఇంటి వద్ద చెత్తను బుట్టల్లో వేయాలని సూచించారు.

కేజే పురంలో గోవులకు పూజలు

మాడుగుల రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కేజే పురం జంక్షన్‌లోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం గోవులకు ప్రత్యేకంగా పూజలు చేశారు. భక్తులు గోమాతను నమస్కరించుకుని చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రాపేటి రామకొండారావు, సభ్యులు కందికొండ కొండబాబు, భక్తులు పాల్గొన్నారు.

ఎ.కొత్తపల్లిలో సత్యసాయి బాబా అఖండ నామ సంకీర్తన

దేవరాపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎ.కొత్తపల్లిలో శనివారం సత్యసాయి బాబా అఖండ నామ సంకీర్తన ప్రారంభమైంది. సత్యసాయి ఆధ్యాత్మిక విభాగం భజన మండలి సభ్యుల అఖండ నామ సంకీర్తనతో గ్రామం మార్మోగింది. ఆదివారం సాయంత్రం వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని సత్యసాయి సేవాసమితి జిల్లా అధ్యక్షుడు కె.అప్పలనాయుడు తెలిపారు.

నేటి నుంచి ప్రజా పోరు బాట

కె.కోటపాడు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సూరెడ్డిపాలెం గ్రామంలో ప్రజా సమస్యల ఆదివారం నుంచి పోరుబాట పడతామని సీపీఎం నాయకులు తెలిపారు. ఈ మేరకు శనివారం పోస్టర్లు విడుదల చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయాలని, దళితులపై దాడులు, అత్యాచారాలు అరికట్టాలని, నాయకులు జి.నాయనబాబు, వి.సూర్యనారాయణ, బి.ఆదినారాయణ, జె.సముద్రం, బొడ్డ అర్జున తదితరులు డిమాండ్ చేశారు.

ఆరోగ్యానికి రక్ష టీకా





వ్యాక్సినేషన్‌తో ఎన్నోరకాల వ్యాధులకు అడ్డుకట్ట

- శరీరంలో వ్యాధి నిరోధక శక్తి అభివృద్ధి
- చిన్నారులకు టీకాలు వేయించడంలో అలసత్వం వద్దు
- ప్రభుత్వాస్పత్రుల్లో ఉచితంగా టీకా మందు

నేడు ప్రపంచ వ్యాధి నివారణ టీకాల అవగాహన దినోత్సవం

'నిండు జీవితానికి రెండు చుక్కలు'...పోలియో వ్యాక్సిన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ నినాదం. 'వ్యాధి వచ్చాక నివారణోపాయం కోసం ప్రయత్నించే కంటే ముందస్తు జాగ్రత్తే మేలు' సూత్రం నుంచి ఉద్భవించినదే 'టీకా' మందు. టీకా మందులన్నింటికీ ఈ నినాదం అచ్చుగుద్దినట్లు సరిపోతుంది. ఎన్నో రకాల వ్యాక్సిన్‌లు సకాలంలో చిన్నారులకు వేయించడం ద్వారా పలు రోగాల నుంచి దూరం చేయొచ్చు. ఈ కారణంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు వెచ్చించి ఉచితంగా టీకా మందులను వేయిస్తున్నాయి. టీకా మందు ప్రాముఖ్యతను గుర్తించి వాటిని సద్వినియోగం చేసుకునేందుకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఒక్క టీకా ఎన్నో రోగాలకు చెక్ పెడుతుంది. రెండు చుక్కల మందు ప్రాణాంతక వ్యాధిని దూరం చేస్తుంది. టీకా మందు అంటే శరీరంలో రోగ నిరోధక శక్తిని అభివృద్ధి చేసే వ్యాక్సిన్. చిన్న వయసులో పిల్లల్ని వేగంగా రోగాలు ఆశ్రయిస్తాయి. కొందరికి పుట్టుకతోనే కొన్ని సమస్యలు వెంట వస్తాయి. వీటన్నింటికీ ఆదిలోనే అంతం పలికేందుకు ఉద్దేశించిందే టీకా మందు. టీకా వేయడం వల్ల బాల్యంలో వ్యాపించే రోగాలు విజృంభించకుండా ఉండేందుకు అవసరమైన రోగ నిరోధకశక్తిని శరీరంలో ఉత్పత్తి చేస్తాయి. ముఖ్యంగా క్షయ, కంఠసర్పి, కోరింతదగ్గు, ధనుర్వాతం, పోలియో, తట్టు, కామెర్లు, మెదడువాపు, హిబ్ (న్యుమోనియా) వ్యాధుల నుంచి రక్షణకు టీకా ఎంతో ఉపయుక్తం. అంతటి విలువైన టీకాలను రూ.కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నా అవగాహన లోపం కారణంగా చాలామంది వాటిని వినియోగించుకోలేకపోతున్నారు. టీకా మందుపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఏటా ఓ రోజును ప్రత్యేకంగా కేటాయించారు. నేడు ప్రపంచ వ్యాధి నివారణ టీకాల దినోత్సవం సందర్భంగా నిపుణులతో మాట్లాడి 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

టీకా అంటే?

టీకా లేదా వ్యాక్సిన్ అనేది వ్యాధి నిరోధక మందు. వ్యాధి కారక క్రిములు, సూక్ష్మజీవులు, వైరస్‌లు శరీరంలోకి చేరకుండా నిరోధించే మందు. ముందుగానే టీకా వేయడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక సామర్థ్యం అభివృద్ధి చెందుతుంది. పిల్లలే కాకుండా పెద్దలు కూడా కొన్నిరకాల టీకాలు వేయించుకోవడం ద్వారా పలు రకాల వ్యాధుల బారినపడకుండా ఉండొచ్చు.

గర్భిణులకు ఇచ్చే టీకా..

గర్భం దాల్చిన వెంటనే టీడీ-1 0.5 ఎంఎల్ తీసుకోవాలి. కండరాల ద్వారా చేతి పైభాగంలో దీనిని ఇస్తారు. మొదటి టీడీ తీసుకున్న నాలుగు వారాలకు టీడీ-2 0.5 ఎంఎల్ ఇస్తారు. టీడీ బూస్టర్‌ను మూడేళ్లలోపు మరోసారి గర్భం దాల్చితే టీడీ-2 డోస్ తీసుకున్న వారికి ఇస్తారు.

అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్

టీబీని నియంత్రించే ఉద్దేశంతో ప్రస్తుతం ట్రయల్ రన్ విధానంలో జిల్లాలో అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ అందిస్తున్నారు. 18 ఏళ్లు దాటిన వారికి



స్మోకర్స్, డయాబెటిస్ బాధితులు, టీబీ బాధితులు, టీబీ చికిత్స తీసుకుంటున్న వారి ఇంట్లో ఉన్న వారికి, బీఎంఐ 18 కంటే తక్కువ ఉన్న వారికి ఈ వ్యాక్సిన్ ఇస్తున్నారు. టీబీని తగ్గించేందుకు దీన్ని ఇస్తున్నారు. లక్షన్నర మందికి జిల్లాలో ఇప్పటి వరకు అందించారు.

ఇదీ లక్ష్యం

కొన్ని రకాల టీకాలను పిల్లల వయసు బట్టి అందిస్తారు. ఆ సమయాన్ని మర్చిపోకుండా తల్లిదండ్రులు టీకాలు వేయించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. పుట్టిన వెంటనే ఒకసారి, ఒకటో నెలలో రెండోసారి, రెండో నెలలో మూడోసారి, మూడో నెలలో నాలుగోసారి, తొమ్మిదో నెలలో ఐదోసారి, ఏడాదిలో ఆరోసారి, ఐదేళ్లలో ఏడోసారి టీకాలను చిన్నారులకు వేయించాలి. అంటే ఐదేళ్లలో ఏడుసార్లు చిన్నారులకు తప్పనిసరిగా టీకాలు వేయించాల్సి ఉంటుంది.

అవగాహన ఏర్పర్చుకోవాలి

వ్యాక్సినేషన్‌పై తల్లిదండ్రుల్లో అవగాహన తప్పనిసరిగా ఉండాలని వైద్య నిపుణులు, అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న టీకాల గురించి చిన్నారులు తల్లిదండ్రులు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యులను అడిగి తెలుసుకోవాలి. జ్వరం, దగ్గు వంటి ఇబ్బందులు ఉన్నప్పుడు టీకాలను వేయించకుండా ఉండాలి. సాధారణంగా ఎన్ని టీకాలనైనా పిల్లలకు ఇవ్వొచ్చు. మళ్లీ నాలుగు వారాల వరకు టీకాలు ఇవ్వకూడదు. పల్స్ పోలియో కార్యక్రమం, రేబిస్ టీకాలకు ఈ షరతు వర్తించదు. టీకా వేయించిన తరువాత అరగంట వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దే వేచి ఉండడం మంచిది. ఎలాంటి ప్రతికూల చర్య కనిపించినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అన్ని టీకాలు ప్రతికూల చర్యలకు కారణం కానప్పటికీ ఏదైనా ఇబ్బంది కలిగితే వైద్యుడికి చూపించడం మంచిది.

వ్యాక్సినేషన్లు విషయంలో నిర్లక్ష్యం తగదు



పిల్లలకు ఇచ్చే వ్యాక్సినేషన్లు విషయంలో నిర్లక్ష్యం తగదు. తప్పనిసరిగా పిల్లలకు వ్యాక్సిన్లు ఇవ్వాలి. గర్భం దాల్చినప్పటి నుంచి, పుట్టిన బిడ్డకు ఐదేళ్లు నిండేంత వరకు వ్యాక్సినేషన్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను ఆశ కార్యకర్త గానీ, ఏఎన్ఎంగానీ తెలియజేస్తారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. నగర పరిధిలోని అర్బన్ హెల్త్ సెంటర్స్‌లో వ్యాక్సిన్లు అందిస్తారు. పిల్లలకు ఇవ్వాల్సిన వ్యాక్సిన్లు తప్పకుండా ఇచ్చేలా తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలి. వ్యాక్సినేషన్‌తో అనేక వ్యాధులు ముప్పును పిల్లలకు తొలగించే అవకాశం ఉంది.

– డాక్టర్ జీవనరాణి, విశాఖ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి

ఇవీ టీకాలు



జీరో డోసు: పుట్టిన వెంటనే శిశువుకు 24 గంటల్లోపు జీరో డోసు ఓపీవీ, బీసీజీ, హెపటైటిస్-బి వ్యాక్సిన్ టీలు ఇవ్వాలి.

బీసీజీ: పుట్టగానే లేదా వీలైనంత తొందరగా ఏడాదిలోపు ఈ వ్యాక్సిన్ ఇవ్వాల్సి ఉంటుంది. బిడ్డ ఎడమ భుజానికి 0.5 ఎంఎల్ సూది మందు ఇస్తారు. దీని ద్వారా పిల్లల్లో ఊపిరితిత్తులు, మెదడు, ఇతర అవయవాలకు సంబంధించిన సమస్యలతోపాటు టీబీ రాకుండా కాపాడుకోవచ్చు.

హెపటైటిస్ బి: బిడ్డ పుట్టిన వెంటనే 24 గంటల్లోపు 0.05 ఎంఎల్ తొడ వెలుపలి భాగంలోని కండరానికి ఇస్తారు. దీనివల్ల కామెర్లు రావు. పెద్ద వయసులో వేధించే లివర్ సిర్రోసిస్ కేన్సర్లకు దూరం కావచ్చు.

ఓపీవీ: ఓపీవీ జీరో డోస్ వ్యాక్సిన్ పుట్టిన వెంటనే లేదా 15 రోజుల్లో రెండు చుక్కలు ఇవ్వాలి. ఓరల్ పోలియో వ్యాక్సిన్‌గా చెప్పే ఈ మందుతో పోలియోకు దూరం చేయవచ్చు.

రోటా వైరస్: పుట్టిన 6, 10, 14 వారాల తరువాత నోటి ద్వారా ఐదు చుక్కలు చొప్పున ఈ మందువేస్తారు. దీనివల్ల రోటా వైరస్ వల్ల కలిగే విరేచనాలకు రక్షణ లభిస్తుంది. హాస్పిటల్‌లో చేరి సెలైన్ ఎక్కించుకోవాల్సిన అవసరాన్ని, పోషకాహార లోపాన్ని తగ్గించుకోవచ్చు.

పెంటావాలెంట్ టీకా: ఇది అత్యంత ప్రధానమైన టీకా. ఈ టీకా ద్వారా ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. బిడ్డ పుట్టిన 6, 10, 14 వారాల్లో 0.05 ఎంఎల్ చొప్పున ఎడమ తొడ వెలుపలి నుంచి కండరాల్లోకి ఇస్తారు. ప్రధానంగా ఐదు వ్యాధుల నుంచి ఇది రక్షణ కల్పిస్తుంది. కంఠసర్పి, కోరింత దగ్గు), శిశు పక్షవాతం, హెపటైటిస్ బి (కామెర్లు), హిమోఫీలిస్

ఇన్‌ఫ్లూయెంజా టైప్ బీ: (న్యుమోనియా, మెదడువాపు, చెవిటితనం) రాకుండా నివారిస్తుంది. ఏడాదిలోపు పిల్లలకు మాత్రమే ఈ టీకా ఇస్తారు.

మీజిల్ టీకా: తొమ్మిది నెలలు నిండిన చిన్నారులకు మీజిల్స్ (తట్టు) టీకా ఇస్తారు. 0.05 ఎంఎల్ చొప్పున కుడి భుజం చర్మం కింద చేస్తారు.

విటమిన్ ఏ ద్రావణం: ఈ ద్రావణాన్ని 16 నెలలు తరువాత ప్రతి ఆరు నెలలకు ఒకసారి రెండు ఎంఎల్ చొప్పున మొత్తం తొమ్మిది డోసులు అందించాలి. ఐదేళ్ల వరకు అందిస్తారు. దీనివల్ల చిన్న వయసులో వచ్చే శ్వాసకోశ వ్యాధులైన జలుబు, దగ్గు, నిమ్ము, జీర్ణకోశ వ్యాధులైన విరేచనాలు, రేచీకటి, చర్మవ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు.

బూస్టర్ డోసు: 14-24 నెలలలోపు ఓపీవీ, డీపీటీ, డీపీటీ-1, మీజల్స్-2, జేఈ-2, విటమిన్ ఏ ద్రావణం ఇవ్వాలి.

మదుము రక్షణ గోడ కూలి వృద్ధుడి దుర్మరణం

కె.కోటపాడు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పంట పొలాలకు నీరు విడిచి పెట్టేందుకు మదుము వద్ద మట్టి తీస్తుండగా రక్షణ గోడ కూలి ఓ వృద్ధుడు శనివారం మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని సింగన్నదొరపాలెం శివారు రామచంద్రపురం గ్రామానికి చెందిన రొంగలి కన్నబాబు (64) తన మిత్రుడు డోకల మోహన్ సన్యాసిరావుతో కలిసి శనివారం కె.కోటపాడు పైడమ్మ చెరువు వద్దకు వెళ్లారు. మదుముకు అడ్డంగా ఉన్న ఇసుక బస్తాలను తొలగిస్తుండగా మదుము గోడ కూలి రొంగలి కన్నబాబుపై పడింది. దీంతో కన్నబాబు అక్కడే మృతి చెందాడు. సమీపంలోని రైతులందరూ మదుము పగులగొట్టి మృతదేహాన్ని బయటకు తీశారు. మోహన్ సన్యాసిరావు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మృతుని భార్య పార్వతి ఫిర్యాదు మేరకు ఏ. కోడూరు ఎస్ఐ డి. లక్ష్మీనారాయణ కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



మృతి చెందిన రొంగలి కన్నబాబు

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	107.00
లైవ్ ధర	123.00
విత్ స్కిన్	224.00
స్కిన్ లెస్	234.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

గుండెపోటుతో పారా మిలట్రీ జవాను మృతి

- పోలీసు అధికార లాంఛనాలతో కిల్లివానిపాలెంలో అంత్యక్రియలు



బండారు చంద్రి నాయుడు (ఫైల్)



చంద్రినాయుడు అంత్యక్రియల్లో గాల్లోకి కాల్పులు జరుపుతున్న సీఆర్‌పీఎఫ్ జవాన్లు

సబ్బవరం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అయ్యన్నపాలెం శివారు కిల్లివానిపాలెం గ్రామానికి చెందిన పారా మిలట్రీ జవాను బండారు చంద్రినాయుడు (30) గుండెపోటుతో మృతి చెందారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఖరగ్‌పూర్‌లో ఎన్నికల విధులు నిర్వహిస్తుండగా ఈ నెల 7న అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుప్పకూలి మృతి చెందారు. శనివారం స్వగ్రామానికి మృతదేహాన్ని తీసుకురావడంతో ఆయనను కడసారి చూసేందుకు వందలాదిగా ప్రజలు తరలి వచ్చారు. ఆయన బంధువులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. బండారు చంద్రినాయుడు బీటెక్ వరకు చదువు కున్నారు. 2021లో పారా మిలట్రీ జవానుగా ఉద్యోగంలో చేరారు. అదే విభాగంలో పని చేస్తున్న పరవాడ మండలం వెన్నలపాలేనికి చెందిన నందినిని గతేడాది అక్టోబరు 26న వివాహం చేసుకున్నారు. ఇద్దరూ ఉత్తరప్రదేశ్‌లో ఒకే బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తు న్నారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో భాగంగా ఖరగ్‌పూర్‌లో విధుల్లో ఉండగా ఈ నెల 7న అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందారు. అన్ని రకాల లాంఛనాలు పూర్తి చేసి మృతదేహాన్ని మిలట్రీ వాహనంలో సీఆర్‌పీఎఫ్ అధికారులు స్వగ్రామం తరలిం చారు. చంద్రినాయుడును కడసారి చూసేందుకు అయ్యన్నపాలెంతో పాటు బోదివలస, గుల్లేపల్లి, ఎల్లుప్పి తదితర గ్రామాల నుంచి పెద్దఎత్తున జనం తరలివచ్చారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. భార్య నందిని, తల్లి మల్లమ్మ, సోదరి పార్వతి కన్నీరు మున్నీరుగా విలపిస్తుండడం పలువురిని కంటతడి పెట్టించింది. ఆయన మృతదేహంపై సీఆర్‌పీఎఫ్ సిబ్బంది జాతీయ పతాకం కప్పి గౌరవ వందనం చేశారు. చివరి సారిగా గాల్లోకి కాల్పులు జరిపారు. సర్పంచ్ బుదిరెడ్ల శ్రీలక్ష్మి, ఎంపీపీ బోకం సూర్యకుమారి, ఉప సర్పంచ్ కనకరాజు, బోకం రామునాయుడు, సబ్బవరపు నారాయణమూర్తి తదితరులు జవానుకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ ఎస్ఐ ఎన్.అమ్మునాయుడు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

నత్తనడకన ఇళ్ల నిర్మాణం

... 5వ పేజీ తరువాయి

ఉన్నారు. నర్సీపట్నం మండలంలో 36 శాతం, నాతవరం 43 శాతం, గొలుగొండ 46 శాతం, మాకవరపాలెం 42 శాతం, నర్సీపట్నం అర్బన్ 53 శాతం, పాయకరావుపేట 30 శాతం, నక్కపల్లి 33 శాతం కోటవురట్ల 41 శాతం, ఎస్ రాయవరం 39 శాతం, రావికమతం 52 శాతం, రోలుగుంట 55 శాతం, మాడుగుల 41 శాతం, చీడికాడ 31 శాతం ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. డివిజన్ సరాసరి చూసుకుంటే 40 శాతం మంది మాత్రమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు.

తాజాగా సకాలంలో బిల్లుల చెల్లింపులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బిల్లులు బకాయిలు లేకుండా చెల్లిస్తోంది. దీంతో ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు అధికారులు సూచిస్తున్నారు. శ్లాబ్‌లు, రూఫ్ లెవల్‌లో ఉన్న ఇళ్లు డిసెంబరులోగా పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ ఈఈ కె. నీరజ కోరుతున్నారు. మొదలు పెట్టని ఇళ్లు ఉంటే మార్చిలోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని, లేదంటే పథకం రద్దు అయిపోయే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు.

నీటి సంఘాల ఎన్నికలకు సమాయత్తం

... 5వ పేజీ తరువాయి

ఈ నెల 13న ప్రకటించనున్నారు. ఈ నెల 21 నుంచి 23 వరకు ప్రాదేశిక నియోజకవర్గాలు, నీటి యాజమాన్య సంఘాలకు ఎన్నికలు జరుపనున్నారు. 24వ తేదీ నుంచి 26 వరకు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు, 27వ తేదీ నుంచి 29 వరకు జలాశయ కమిటీ ఎన్నికలు జరుగుతాయి. జిల్లాలో తాండవ, రైవాడ, కోనాం, పెద్దేరు జలాశయాలకు ఎన్నికలు జరగనున్నాయి. తాండవకు ఐదు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 27 నీటి వినియోగదారుల సంఘాలు, 324 ప్రాదేశిక సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి. రైవాడ జలాశయ పరిధిలో 10 నీటి వినియోగదారుల సంఘాలు, 120 ప్రాదేశిక సభ్యులు, కోనాం జలాశయానికి 8 నీటి వినియోగదారుల సంఘాలు, 96 ప్రాదేశిక సభ్యులు, పెద్దేరుకు 10 నీటి వినియోగదారుల సంఘాలు, 116 ప్రాదేశిక సభ్యులకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు నియమించిన సిబ్బందికి సోమవారం నుంచి శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని నీటి పారుదల శాఖ జిల్లా అధికారి త్రినాథం తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

నేవీ డే విశాఖ నుంచి పూరీకి మార్పు

- పూరీ బీచ్‌లోనే సాహస విన్యాసాలు
- ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

విశాఖపట్నం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఏటా డిసెంబరు 4న తూర్పు నౌకాదళం విశాఖపట్నంలో నిర్వహించే నేవీ డే కార్యక్రమాలను ఈసారి ఒడిశాలోని పూరీలో నిర్వహించాలని నిర్ణయించారు. ఆ రోజున నౌకాదళంలోని అన్ని విభాగాలు తీరంలో సాహస విన్యాసాలు నిర్వహించడం ఆనవాయితీ. ముఖ్యంగా వైమానిక దళం ఆకాశంలో చేసే అద్భుతాలు ఆశ్చర్యం కలిగిస్తాయి. భారత రాష్ట్రపతి, త్రివిధ దళాల అధిపతి ద్రౌపదీ ముర్ము ఒడిశా రాష్ట్రానికి చెందినవారు కావడంతో ఆమె పూరీలో జరిగే నేవీ డేకి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. తూర్పు నౌకాదళం ప్రధాన కేంద్రమైన విశాఖలో కాకుండా వేరే ప్రాంతంలో నేవీ డే విన్యాసాలు నిర్వహించడం ఇదే ప్రథమం. గత ఏడాదే దీనికి బీజం పడింది. పశ్చిమ నౌకాదళం కేంద్రమైన ముంబైలో ఏటా నేవీ డే నిర్వహించేవారు. గత ఏడాది ఛత్రపతి శివాజీ ప్రాంతమైన సింధుదుర్గ్‌లో నేవీ విన్యాసాలు నిర్వహించారు. వాటికి దేశ ప్రధాని నరేంద్రమోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసారి దానిని తూర్పు నౌకాదళంలో అమలులోకి తీసుకువచ్చారు. ఉత్తరాంధ్ర, ఒడిశా అంతా గతంలో కళింగ సామ్రాజ్యంగా వ్యవహరించేవారు. అందులో గిరిజనుల పాత్ర కీలకం. ఒడిశా కూడా తూర్పు నౌకాదళంలో భాగమే కాబట్టి అక్కడ రాష్ట్రపతి కోసం నేవీ విన్యాసాలు నిర్వహిస్తున్నారు. నేవీ డే సందర్భంగా ప్రధాన నగరాల్లో ఏదో ఒక కార్యక్రమం ఏర్పాటుచేయడం ఆనవాయితీ. తూర్పు నౌకాదళం కోల్‌కతా, పారదీప్, పాండిచ్చేరి, చెన్నై వంటి నగరాలకు యుద్ధనౌకలను, హెలికాప్టర్లను పంపించి, అక్కడి పౌరులకు వాటిని సందర్శించే అవకాశం కల్పిస్తుంది. ఈసారి ప్రధాన కేంద్రమైన విశాఖలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదు. నౌకాదళంలోని నౌకలు, విమానాలు, హెలికాప్టర్లు, సబ్‌మెరైన్లు అన్నీ పూరీ వెళతాయని నేవీ వర్గాలు తెలిపాయి.

ఈఎన్‌సీ చీఫ్‌ను కలిసిన ఒడిశా నేవీ అధికారి

విశాఖపట్నం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఒడిశా కమాండ్ నేవల్ ఇన్‌చార్జి బి.దీపక్ అనిల్ తూర్పు నౌకాదళం చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధార్కర్‌ను శనివారం విశాఖపట్నంలో కలిశారు. డిసెంబరులో పూరీలో జరగనున్న బాలీ యాత్ర, నేవీ సాహస విన్యాసాల ప్రదర్శనపై వారు చర్చించారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

కశింకోట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి గడ్డిమందు తాగి కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి సీఐ అల్లు స్వామినాయుడు తెలిపిన వివరాలివి. మండలంలోని చెరకాం గ్రామానికి చెందిన రెడ్డి బాబ్జీ (29) ఆస్తమా, బ్లడ్ ఇన్ఫెక్షన్, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నాడు. వీటన్నింటితోనూ మనస్తాపం చెందిన బాబ్జీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో గడ్డి మందు తాగి ఇంటి దగ్గరలో పడిపోయి ఉన్నాడు. దీంతో అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందినట్టు అతని తండ్రి కన్నబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మృతదేహానికి శవ పంచనామా చేసి కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేశామని సీఐ చెప్పారు.



మృతుడు రెడ్డి బాబ్జీ (ఫైల్)

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, CHINNAM MARY JUSU KRUPAMMA (Old Name), W/o. Polumatla Sugjana Raju, resident of 1-78-7/1, MIG-2, 167, Sec-3, Dharma Sakthi Nagar, MVP Colony, Visakhapatnam. Change my name from CHINNAM MARY JUSU KRUPAMMA (Old Name) to CHINNAM MARY JESU KRUPAMMA (New Name) henceforth I am being called as CHINNAM MARY JESU KRUPAMMA (New Name), W/o. Polumatla Sugjana Raju for all purposes. AJV_205002

CHANGE OF NAME

★ I, THOTA VINODKUMARRAJU (Old Name), S/o. Thotakura Venkata Narasimha Raju, resident of Kotta Navarasapuram, Yunuguvanilanka, West Godavari. Change my name from THOTA VINODKUMARRAJU (Old Name) to THOTAKURA VINOD KUMAR RAJU (New Name) henceforth I am being called as THOTAKURA VINOD KUMAR RAJU (New Name) for all purposes. AJV_205003

VEHICLES FOR SALE

★ AP39 SJ 2298 - ACTIVA 6G 2023; AP39 TD 4579 - EICHER PRO 1114XP H HSD 2019; AP39 TR 3666 - BOLERO PICKUP FB 1.7PS 2020; AP31 TM 0385- TATA ACE MEGA BSIV 2017. Cont.: Kanakadurga Finance Ltd., Narsipatnam. Cell: 9959802666 AJV_204587



SEPTIC TANK

★ Bavya Sree Septic Tank Services. Septic Tank, Drainage, Pipeline, Jam Cleaning, Dedicated Staff, Hygenic Cleaning. Cont.: 8886044436, 8886044437 AJV_204836

RESORTS

★ విజయనగరం కలెక్టరేట్‌కు 15 కి.మీ. సమీపంలో ఫ్యామ్ ల్యాండ్ & రిసార్ట్ ఓపెన్ ఫ్లాట్స్ కేవలం గజం రూ.5 వేలు మాత్రమే. సంప్ర॥ రూప, సెల్ : 9014997649, 9505178788 AJV_192198

FLATS FOR SALE

★ Ready to Move 1030 sft. 2 BHK, W/F Flat for Sale in Pollutions free zone developing area @ 35L only. Not negotiable only one flat available quality construction at Tagarapuvalasa. Cont.: 98667 46418 AJV_204585

PLOTS FOR SALE

★ విశాఖపట్నం, సబ్బవరం ఎడ్యుకేషన్ హబ్ నందు నేషనల్ కాలేజ్ వెనుక భాగం గాలి భీమవరం పాలిటెక్నిక్, Opp. SBI కోలని, వుడా లేఅవుట్‌లో 168, 176 గజాలు వుడా ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9885226354, 6303824415 AJV_205005

★ SPOT REGISTRATION VMRDA & RERA Approved Plots Sale @ Kothavalasa, Bhogapuram, Atchutapuram with all amenities. Ph: 9949233989 AJV_7717

★ Vizag Financial Capital VMRDA Plots for Sale Near by Bhogapuram International Airport. Cont.: 8639765271 AJV_204580

★ 217 sq.yds. at Simhapuri Layout Phase 2, W/F 100 ft. Road, Near BRTS Road, 1 km Vepgunta to Simhachalam. Ph: 8309494629, 9885180930 AJV_204581

▸ VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం బెంజిసర్కిల్‌కి 5 కిమీ, బందరు రోడ్డు, నున్న మాజీవీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ఫ్లాట్స్ చ.గ. 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ఫ్లాట్స్. సంప్ర.73372 42575 AJB_90

For Advertisement Contact : 9963231176 9966165093

CHANGE OF NAME

★ I, THOTA NARASIMHARAJU (Old Name), S/o. Thotakura Subbaraju, resident of Kotta Navarasapuram, Yunuguvanilanka, West Godavari. Change my name from THOTA NARASIMHARAJU (Old Name) to THOTAKURA VENKATA NARASIMHA RAJU (New Name) henceforth I am being called as THOTAKURA VENKATA NARASIMHA RAJU (New Name) for all purposes. AJV_205004

PASSPORT LOST

I, YERRA NARASIMHAMURTHY, S/o. Narasimhamurthy, Age: 25 yrs., Cultivation, R/o. Papayyapalem Village, Makavarapalem Mandal, Anakapalli Dist. I have lost my Original Pass Port (No.N7842323) when I was travelling from Papayyapalem to Makavarapalem by bike. If any found please Contact : 9182206142

BUILDING CONSTRUCTION

★ K.P. Constructions వారిచే మీకు నచ్చిన విధంగా as వాస్తు, as ఇంజనీరింగ్ డ్రాయింగ్ ప్రకారము ఇల్లు కట్టి ఇవ్వబడును. సంప్ర॥ 7794955711 AJV_204679

HOUSE FOR SALE

★ 125 sq.yds. East Facing G+1 Individual House for Sale Near Pendurthi. Direct Parties only. Contact : 8142244440 AJV_204577

★ దేశపాత్రునిపాలెం కొత్తవలస దగ్గర 130 గజాల్లో G+1 నార్త్ ఫేసింగ్‌లో గల ఇండివిడ్యువల్ ఇల్లు రెడీ టు ఆక్యుపేతో కలదు. సంప్ర॥ 9966218163 AJV_204586

LAND FOR SALE

★ రణస్థలం to నెల్లిమర్ల మెయిన్ రోడ్డుకి 1 కి.మీ. 2వ బిట్టు 33 సెంట్లు E/NF 30ft./20ft. Road Nr. AP హెరిటేజ్ జూనియర్ కాలేజ్, గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక & 2 రోడ్ కార్నర్. డెవలపర్ ఏరియా. సంప్ర॥ 8309494629, 9885180930 AJV_204583

FOR SALE

★ మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న A/C Boutique equipment మరియు ఫర్నిచర్ Goodwill తో అమ్మకమునకు కలదు. MVP Colony Sector- 4, Cont.: 9491002233 AJV_204582

★ రెస్టారెంట్ అమ్మకం. పెందుర్తి (వయా అరకు రోడ్)లో మంచి రన్నింగ్ బిజినెస్‌లో ఉన్న మరియు అన్ని రకముల ఎక్విప్‌మెంట్‌తో అమ్మకం. సంప్ర॥ 7799234582, 9381863550 AJV_204584

వైద్యం

▸ స్పాండిలైటిస్, స్పైనల్ ప్రాబ్లమ్స్, జాయింట్ పెయిన్స్, స్కిన్ & దీర్ఘ వ్యాధులకు చికిత్స చేయబడును. Dr. K. శివరామకృష్ణ, MD ఆయుర్వేద, వైజాగ్ సంప్ర. 93477 38611 AJB_4642